కరీంనగర్
సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 04 మార్చి 2024 13పేజీలు



## కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం

- 12న భారీ బహిరంగ సభ

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

# జోరుగా బెల్టు దందా

- గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు
- ప్రతి పల్లెలో అర్ధరాత్రి వరకు విక్రయాలు
- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు

సూర్య కోనరావుపేట

పట్టణాల్లో అనుమతులతో మద్యం షాపులు కొనసాగిస్తున్నా, పల్లెల్లో మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే బెల్టుషాపుల నిర్వహకులు యథేచ్ఛగా దందాను కొనసాగిస్తు న్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఉదయం (మిగతా 2లో)







## హామీల అమలుకు కాంగ్రెస్ కోట్లు ఎక్కడి నుంచి తెస్తుంది

- కండిషన్‌ల పేరుతో గ్యారంటీలో కోత పెడుతున్న కాంగ్రెస్
- పోరాటం మేం చేస్తే.... అధికారం కాంగ్రెస్‌కు దక్కింది
- మోడీ లేని దేశం లేదు
- ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

సూర్య, హుజురాబాద్

ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కాంగ్రెస్ అనేక మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, హామీలు అమలు కావాలంటే కోట్లాది రూపాయలు నిధులు ఎక్కడి నుంచి తెస్తుందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో పలు వార్డులు ఆయన పర్యటించారు. అనంతరం బోర్నపల్లి, ఇప్పల నర్సింగాపూర్ గ్రామాలలో (మిగతా 2లో)



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- అందరూ సహకరించాలి
- జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ
- పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా అందరం కలిసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ వై సునీల్ రావుతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడు తూ పోలియో వ్యాధిని (మిగతా 2లో)



## డ్రగ్స్‌కి నో చెప్పండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి



- డ్రగ్స్, గంజాయి నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన 5కె రన్‌కు భారీ స్పందన

సూర్య రాజన్న సిరిసిల్ల.

యువత డ్రగ్స్‌కి నో చెప్పి, బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల పట్టణంలో 5కే రన్ నిర్వహించారు.పట్టణంలోని అంబేద్కర్ చౌక్, నేతన్న చౌక్, కొత్త చెరువు, చంద్రంపేట మీదుగా తిరిగి అంబేద్కర్ చౌక్ వరకు ఈ 5కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు (మిగతా 2లో)



# జోరుగా బెల్టు దందా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలను చేపడుతున్నారు. కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మర్తనపేట, నిమ్మపల్లి గ్రామ శివారులో వైన్ షాపులు ఉన్నాయి. వీటి నుంచి ప్రతిరోజూ ఆటోలో, కారుల్లో మద్యాన్ని బెల్ట్ షాప్ లకు తరలిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాల నిర్వహణ ఇష్టారీతిన కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వైన్స్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు ఆటోలో తరలిస్తున్న మద్యం అడ్డుకోవా ల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందన్న ఆరోపణలు విపిస్తున్నాయి. గ్రామా లు, తండాల్లో బెల్టుషాపు దుకాణాలు కొనసాగు తున్న అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. ఒకవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరోవైపు బెల్టు దుకాణాలు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా బెల్టు దుకాణాలు కొనసాగుతున్న చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది.

**- ఒక్కో గ్రామంలో రెండు నుంచి ఎనిమిది బెల్టు షాపులు..**

ఓవైపు బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టు దుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చి సంవత్సరం అవుతోంది. గ్రామాల్లో బెల్టు దుకాణాలు జోరందుకున్నాయి. ఒక్కో గ్రామంలో రెండు నుంచి ఎనిమిది వరకు బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. గ్రామం ఆధారంగా బెల్టుషాపులు సంఖ్య ఉంటుంది. చిన్న గ్రామం అయితే రెండు నుంచి నాలుగు వరకు, పెద్ద గ్రామం అయితే 8 వరకు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి వరకు మద్యం లభిస్తుంది. గతేడాది డిసెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చింది. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతో మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈసారి ఎన్నికల పోరువల్ల మద్యం వ్యాపారుల మధ్య తీవ్ర పోటీ ఏర్పడి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు.

**- బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న మద్యం వ్యాపారులు**

సిండికేట్‌గా మారి మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు మద్యం వ్యాపారులు పలువురు పలుకుబడి ఉన్నవారు పోటీపడ్డారు. ఇటీవల గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణకు ఎంఆర్పీ కంటే రూ.10 నుంచి రూ. 40 వరకు ఎక్కువ నూతన మద్యం విధానంలో కరోనా కాలంలో మద్యం రేట్లను ప్రభుత్వం ఎమ్మార్పీ రేట్లు చేశాయి. ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువగా రూ.10 నుంచి రూ. 30 వరకు గ్రామాల్లో అమ్ముతున్నారు. మద్యం అనుమతి ఉన్న దుకాణానికి వెళ్లి రావడానికి అయ్యే ఖర్చు కంటే గ్రామాల్లోనే కొనుగోలు చేయడం మంచిదనే అభిప్రాయంతో మద్యం ప్రియులు ఉండడంతో బెల్టు దుకాణాలకు తిరిగే లేకుండా పోయింది. బెల్టు దుకాణాలు నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తూ ఉండడంతో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అక్రమంగా బెల్టుషాపులను నిర్వాహకులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో జోరుగా సాగుతున్న ఈ బెల్టు షాపులనిర్వహణకు అడ్డుకట్ట వేయాలని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. మద్యానికి బానిస కావడంతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. బెల్టుషాపు లను అధికారులు నియంత్రించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# హామీల అమలుకు కాంగ్రెస్ కోట్లు ఎక్కడి నుంచి తెస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దోఖాబాజీ (మోసపూరిత) పార్టీ అని, వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటికి కోతలు పెడుతూ ప్రజలను మోసం చేస్తోంద న్నారు. లక్షలాది కుటుంబాలు గత పదేండ్లు ఇండ్లు కోసం అల్లాడుతుంటే నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు ఇస్తామనడం ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే వెయ్యి మందిని పెండ్లికి పిలిచి అందులో 10 మందికి మాత్రమే అరిటాకులో అన్నం పెట్టినట్లుగా ఉందని విమర్శించారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితి ఉందని, అప్పుల్లో ఉన్న తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేయాలంటే రూ. 5 లక్షలు కోట్లు అవసరమని, ఆ నిధులు ఎక్కడి నుండి తెస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్రమోదీ లేని భారత్ ను ప్రజలెవరూ ఊహించుకోవడం లేదన్నారు. మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారని అన్నారు. నన్ను రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, అమిత్ షా, జేపి నడ్డాలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై విశ్వాసంతో టికెట్ ఇచ్చిన పార్టీ నేతలకు ధన్యవాదాలని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం మర్చిపోలేనని, నా జీవితం మీకే అంకితం అని, మీరు వేసిన ఓటు వల్లే రాష్ట్ర అధ్యక్షుడిని చేసిందని, తెలంగాణ ప్రజల పక్షాన పోరాటాలు చేయించి అండగా నిలిచేలా చేసిందని, కష్టాల్లో ఉన్న పేదవాడికి భరోసా ఇచ్చిందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి 12 వేల కోట్ల నిధులు తెచ్చిందని, జాతీయ ప్రధాన కార్యదర్శిని చేసిందని అన్నారు. తొలి జాబితాలోనే సీటు ఇప్పించిందని, ఇదంతా మీ చలువేనని, నా జీవితాంతం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ తానని, మళ్లీ ఎంపీగా గెలిపిస్తే ప్రధానిని ఒప్పించి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో కరీంనగర్ ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. దేశమంతా మోదీ గాలి వీస్తోందని, ప్రజాహిత యాత్రలో భాగంగా వేములవాడ, సిరిసిల్ల, హుస్నాబాద్, హుజురాబాద్ నియోజక వర్గాల్లో పర్యటించానని, ప్రజలు ఆదరిస్తున్నారని, అనూహ్య స్పందన లభిస్తోందని, నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేస్తామని ప్రజలు బహిరం గంగానే చెబుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ మాకు పోటీయే కాదని, గతంలో కంటే భారీ మెజారిటీతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దోఖాబాజ్ పార్టీ అని, 6 గ్యారంటీల విషయంలో ప్రజలను మోసం చేస్తోందని, నియోజకవర్గానికి 3 వేల 5 వందలు ఇండ్లు కట్టించి 5వ హామీ నెరవేరుస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. వామ్మో వీళ్ల మాటలు వింటుంటే మతిపోతోందని. ఎన్నికలకు ముందు ఎట్లాంటి కండిషన్లు లేకుండా అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని ప్రకటించిందని, కాంగ్రెస్ కు ఓటేస్తే మహిళలకు ప్రతినెలా రూ. 2500లు, ఆసరా కింద రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తారని భావించారని అన్నారు. అవి కూడా వంద రోజుల్లో ఇస్తారనుకున్నారని, కానీ వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు కాలేదని, 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలోని హామీలన్నీ అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్ల నిధులు అవసరం అని, అప్పుల్లో ఉన్న తెలంగాణ ఎక్కడి నుండి నిధులు తీసుకొస్తారా....? కాంగ్రెస్ స్పష్టం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అర్హులైన 10 లక్షల మంది పేద కుటుంబాలకు ఇంత వరకు కొత్త రేషన్ కార్డులే ఇవ్వలేదని, వాళ్లకు 6 గ్యారంటీలకు నోచుకోలేదని, పోనీ రేషన్ కార్డులున్న వాళ్లకైనా ఇస్తున్నారా....? అంటే అదీ లేదని, రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే అందులో 40 లక్షల మందికి మాత్రమే 5 వందలకే గ్యాస్ సిలిండర్, 2 వందల యూనిట్లు ఉచిత కరెంట్ ను అమలు చేస్తున్నరని అన్నారు. మిగిలిన 50 లక్షల మందికి కోత పెట్టారని, ఇప్పుడేమో నియోజకవర్గానికి 3 వేల 500 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇస్తరట అని, కొత్తవి కట్టిస్తారా....? శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లు ఇస్తరా....? రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలు ఇండ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నాయని అన్నారు. దరఖాస్తుల మీద దరఖాస్తులు పెట్టి ఆఫీసుల చుట్టూ ఇన్నాళ్లు కాళ్లు అరిగేలా తిరిగరని, ఇప్పుడేమో 3 వేల 500 మందికే ఇస్తామంటే మిగిలిన వాళ్ల సంగతేంది....? ఆయన ప్రశ్నించారు. ఎన్నికల అప్పుడు లేని కండిషన్లు ఇప్పుడు ఎందుకు పెడుతున్నారని అన్నారు. 6 గ్యారంటీలు కాదు, కాంగ్రెస్ 6 మోసాలని ప్రజలకు అర్థమైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న 420 హామీలు కాదు, అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాముల కుమార్, వెంకట్ రెడ్డి, ముత్యంరావు, కరుణాకర్, ప్రభాకర్, శశిధర్, విజయ్ కుమార్, చందన, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం

**- 12న భారీ బహిరంగ సభ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించింది. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బీఆర్ఎస్ అధినేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోసం భాగంగా రోడ్‌షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో ఆయన స్వయంగా పాల్గొనున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 12న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పార్టీ సమావేశాలు పెట్టాలని నేతలకు సూచించారు. బస్సు యాత్రలు చేద్దామని నేతలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రూపుమాపేందుకు అందరూ సహకరిం చాలని పేర్కొన్నారు. పిల్లలందరికీ తల్లిదండ్రు లు పోలియో చుక్కలు వేయించాలని సూచిం చారు. మూడు రోజులపాటు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, డీఐఓ సాజిదా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నవీన, అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**విజిటర్స్ షెడ్డును ఆధునీకరించండి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఉన్న విజిటర్స్ షెడ్డును ఆధునీకరించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఆదివారం షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా ఇందులో షెల్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బెడ్స్, కుర్చీలు, లాకర్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రాత్రిపూట రోగుల కుటుంబ సభ్యులు ఉండేలా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. వారం రోజుల్లో ఈ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చిన్నపిల్లల వార్డుల్లోకి ఎప్పుడు పడితే అప్పుడు రోగుల కుటుంబ సభ్యులను పంపించవద్దని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు.

## డ్రగ్స్‌కి నో చెప్పండి - బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి.

పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మత్తు పదార్థాలను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బింగించాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లాలో యువత మత్తు పదార్థాల బారిన పడకుండా, యువతను చైతన్యపరిచే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలన అవగాహన 5కె రన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువత ముఖ్యంగా మతుపదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువత పురోగతికి అవరోధంగా నిలుస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని సమూలంగా డ్రగ్స్, గంజాయి నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ, తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి, డ్రగ్స్ కి సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి కి అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించడానికి ఏర్పాటుచేసిన డి-అడిక్షన్ సెంటర్ లో మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాధకద్రవ్యాల నిర్మూలన అవగాహన 5కె రన్ కి అనూహ్య స్పందన రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జిలాల్లో మారథాన్ పోటీలు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. గత నెల రోజులగా ఈ 5కె రన్ నిర్వహణ కోసం కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమన్న ఎస్పీ, యువత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల బారిన పడితే కలిగే అనర్థాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విజేతలకు జిల్లా కలెక్టర్ ఎస్పీలు సంయుక్తంగా సైకిళ్లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, డాక్టర్ లు, యువతి, యువకులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

### - విజేతలు పోలీస్ స్టేషన్ వారిగా

**ఓపెన్ కేటగిరి.**

1.రాహుల్ ,వీర్నపల్లి.
2.విజేయ్ కుమార్, రుద్రంగి.
3.బాలయ్య, వీర్నపల్లి
4.సురేష్, వీర్నపల్లి
5.రజినీకాంత్, ఎల్లారెడ్డిపేట్
6.వినోద్ కుమార్, రంగినేని ట్రస్ట్.
7.వకిల్, రుద్రంగి
8. రాజు, ఎల్లారెడ్డిపేట్

**మహిళ కేటగిరీలో.**

1. హారిక , తంగళ్ళపల్లి. 2. మౌనిక, తంగళ్ళపల్లి.
3. విశాల, తంగళ్ళపల్లి. 4. మౌనిక , తంగళ్ళపల్లి.

**-పాత్రికేయ రంగంలో**

1.రవి కుమార్, ఫోటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ.

**-పోలీస్ విభాగంలో...**

1.దేవరాజ్, రాజన్న సిరిసిల్ల జిల్లా.
2.శంకర్, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్.

# నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు

**- మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి చిన్నారి నిండు జీవితానికి... రెండు చుక్కల పోలియో డ్రాప్స్ అవసరమని నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ పల్స్ పోలియో డే సందర్భంగా భగవతి స్కూల్ లో మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా వచ్చి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో డ్రాప్స్ కార్యక్రమం పైలు పలు విషయాలను వైద్య సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. నగర వ్యాప్తంగా పల్స్ పోలియో ఏర్పాటు చేసిన కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సిబ్బంది కి ఆదేశించారు. 33 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన రెండు పోలియో సెంటర్ల వద్ద డ్రాప్స్ వేసిన చిన్నారు సంఖ్య వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు



మాట్లాడుతూ... గతంలో పోలియో వ్యాధితో భారత దేశంలో చాలా మంది వ్యాది భారిన పడి చాలా అనారోగ్య స్థిలిలో చనిపోయారని గుర్తు చేశారు. ప్రతి తల్లిదండ్రి 5 సంవత్సరాల లోపు పిల్లలకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయిస్తే వారికి జీవితకాలం మంచి ఆరోగ్యాన్ని ఇచ్చినవారు అవుతారని సూచించారు. పోలియో డ్రాప్స్ వేయించడంలో తల్లిదండ్రులు ఏమరపాటుగా ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీస్కోని దేశంలో పొలియో మహమ్మరి ఉండ కూడదనే గొప్ప సంకల్పంతో ప్రతి ఏటా పల్స్ పోలియో చుక్కలు పిల్లలకు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి మనమంతా చేయుతను ఇస్తే మన చిన్నారుల భవిష్యత్తే భాగుంటుందని పిలుపు నిచ్చారు. చిన్నారు ఆరోగ్యంగా ఉంటేనే రాబోవు రోజుల్లో ఆరోగ్యకరమైన భారత దేశం తయారవుతుందని అన్నారు. ఇప్పటికే భారత దేశం పోలియో రహిత దేశంగా మారినప్పటికీ ముందస్తు జాగ్రత్తగా పోలియో చక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలియో డ్రాప్స్ వేయిస్తే బలమైన భారత దేశంగా ఉండేందు దోహదం చేసిన వారము అవుతామన్నారు. పల్స్ పోలియో పై ఏమర పాటు నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ 5 సంవత్సరాల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి చిన్నారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భగవతీ స్కూల్ ప్రిన్సిపాల్ రమణ రావు, వైద్య సిబ్బంది, స్థానిక డివిజన్ ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

## నీటిని కృత్రిమ కరువు సృష్టిస్తే ఖబర్దార్

**- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరంలో చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా అని తగ్గించడం జరిగిందని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలో భాగమేనని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ఆరోపించారు.నగరంలో ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి కూడల శిరీష్ లతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ నగర మేయర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వార్థపూరితంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నగరంలో తాగునీటి సరఫరాని చాలా ప్రాంతాల్లో తగ్గించడం అలాగే స్మార్ట్ సిటీ పనుల్లో చెడిపోయినటువంటి నీటి సరఫరా పైపులని బాగు చేయకపోవడం దీని ద్వారా తాగునీరులో పారిశుద్ధ్య మురుగునీరు కలవడం వీటన్నింటిని బూచిగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. అలాగే ఎంపీగా ఉన్నటువంటి బండి సంజయ్ ఏ రోజు కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా నగర ప్రజల సమస్యలను ఏ రోజు కూడా పట్టించుకోకుండా, వాటిపై పర్యవేక్షణ చేయకుండా తన సోమరితత్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాడని, ఆయనని ఏమాత్రం కరీంనగర్ ప్రజలు నాయకునిగా ఎన్నుకోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఈ బిజెపి బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు సరఫరాని ప్రతిరోజు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని అలాగే ముట్టడి కార్యక్రమాలని చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తించి కరీంనగర్ నగర ప్రజల అందరికీ సమానమైన అభివృద్ధిని అందించాలని హితవు పలికారు.

## సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో సోషల్ మీడియా సంగమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ సంఘ్ చాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియాలో మరింత క్రియాశీలంగా ఉండాలన్నారు. ముఖ్యఅతిథి సీనియర్ జర్నలిస్ట్ సురేశ్ కొచ్చాటిల్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాప్తి కాబడుతున్న అనేక అబద్ధపు ప్రచారాల్ని తిప్పికొట్టాలని , వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలియజెప్పాల్సిన బాధ్యత జాతీయవాదులైన ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రతీ జాతీయవాది సోషల్ మీడియాలో నిజమైన దేశచరిత్రను,దేశ సామాజిక-సాంస్కృతిక చరిత్రను దేశంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని,సాంఘిక-సంక్షేమ పథకాలను వాటి ఉద్దేశ్యాలను ప్రయోజనాలను లబ్ధిదారులకు తెలియజేసి దేశహితం కోసం పాటుపడాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.జాతీయవాదం బలపడితేనే భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోగలదని,గత వైభవాన్ని సాధించగలమని ఇందుకోసం ప్రతీ జాతీయవాది సోషల్ మీడియాను మాధ్యమంగా మలచుకోవాలని సూచించారు.సామాజిక కార్యకర్త కట్టా రాజగోపాల్ మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక మూలాలు గొప్పవని వాటిని ప్రస్తుత తరంవారు ఖచ్చితంగా తెలుసుకోవాలనన్నారు. దేశ విచ్ఛిన్నతకు జరుగుతున్న అనేక కుట్రలను ఎదుర్కోవాలని సూచించారు. కులం, వర్గం, ప్రాంతం, భాష పేరుతో జరిగే విభజన వాదాలను తార్కికంగా తిప్పికొట్టాలని చెప్పారు. అంబేద్కర్ పేరుతో జరుగుతున్న సాంస్కృతిక విధ్వంసం, అంబేద్కర్ ఏనాడూ కోరలేదని ఉదాహరణలతో వివరించారు. జాతీయ భావ విస్తరణ వలనే విభజన శక్తులన్నీ తోక ముడుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు నిరంజనా చారి,ఎలగందుల సత్యనారాయణ , సమాచార భారతి కార్యకర్తలు పాల్గొన్నారు.



## గౌడ యువజన సంఘం అధ్యక్షునిగా బొమ్మగాని రంజిత్

**సూర్య చొప్పదండి**

చొప్పదండి గౌడ యువజన సంఘం అధ్యక్షునిగా బొమ్మగాని రంజిత్ ను గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పుదరి మధు , ఉపాధ్యక్షులుగా గుర్రం సాయి కృష్ణ , బొడిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బోడిగే సాయికృష్ణ, బోడిగే శ్రావణ్, కోశాధికారిగా బొడిగే గంగరాజు, బుర్ర హరీష్, కార్యదర్శులుగా బోడిగే మణిచంద్ర, పొన్నం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మేడి రాకేష్, ప్రచార కార్యదర్శిగా బొడిగె ప్రవీణ్, బోడిగే చెంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా జాగిరి సాయి గణేష్ ,బోడిగే శ్రీకాంత్, బొడిగే అనిలు బోడిగే సాయి చందు, బొడిగె సాయికుమార్, బోడిగే రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొమ్మగాని రంజిత్ మాట్లాడుతూ గౌడ యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన నియమాకానికి సహకరించిన గౌడ యువజన సంఘం సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య, గుర్రం రమేష్, మాజీ యువజన సంఘం అధ్యక్షుడు బత్చిని ప్రశాంత్ పాల్గొన్నారు.

## జమ్మికుంట లో పల్స్ పోలియో విజయవంతం

**సూర్య జమ్మికుంట**

పల్స్ పోలియోకార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులు 4 రూట్ సూపర్వైజర్ 1 మొబైల్ టీం పర్యవేక్షణలో విజయవంతమైంది డాక్టర్ ఫర్హాన్ ఉద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మున్సిపల్ పరిధిలోని హై రిస్క్ ప్రాంతాలు అయినా ఇటుక బట్టీలు పత్తి మిల్లులు, పౌల్ట్రీ ఫార్మ్) ద్వారా 0-5 లోపు పిల్లలు 5048 మందికి గాను 4795 మంది పిల్లలకు అనగా 95% మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు పోలియో చుక్కలు వేసకొనని మిగతా పిల్లలకు 4, 5 తేదీలలో 80 టీమ్ లతో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఓల్డ్ మున్సిపల్ ఆఫీసులో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఎంపీపీ శ్రీమతి దొడ్డే మమత ప్రసాద్ పెద్దంపల్లి గ్రామం ప్రైమరీ స్కూల్లో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్య క్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ పరహానుద్దీన్, హిమబిందు, సంధ్యా రాణి, మహొన్నత,సంధ్య, చందన,కార్తీక్, సాజిద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పంజాల ప్రతాప్ గౌడ్ హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, స్వరూప,అరుణ, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గుణుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన నేలపట్ల పరుశురాం సరోజనల కుమారుడు సాయి పవన్ వివాహం అనూషతో కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరుగగా ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, చిటుకూరి అనంతరెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అయోధ్య కు తరలి వెళ్లిన విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ పడకంటి క్రిష్ణ ఆద్వర్యంలో అయోధ్య రామయ్య దర్శనానికి వెళ్లారు. మార్కెట్ రోడ్ లోని భక్తాంజనేయ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి బయలు దేరినారు. వి హెచ్ పి అద్యక్షులు పడకంటి క్రిష్ణ, మొలుమూరి రమేష్, హనుమాన్ సాయి భజన మండలి సభ్యులు పిట్టల రఘు, చీకట్ల లచ్చయ్య, మంచికట్ల, విఠల్, గాజుల రాజ్ కుమార్, దండె మహేష్, గంగరాజు, సిరిపురం రాజు, మొత్తం 40 మంది సభ్యులు తదితరులు వెళ్లగా వీరిని అభినందిస్తూ వారికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, దూస రాము మంచికట్ల మల్లేశం, దండె సత్యానంద్, పొన్నాల తిరుపతి తదితరులు వీడ్కోలు చెప్పారు.



# మహాత్మనగర్ లో పల్స్ పోలియో కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంను మహాత్మానగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపిడిఓ వినయ్ కుమార్ , ఎంపిఓ కిరణ్, ఐసిడిఎస్ డిడబ్లూఓ సరస్వతి పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు చేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కచ్చితంగా పోలియో చుక్కలు వేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లుకవిత,పద్మ,అంబికా,ఆశా సుజాత,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# సీనియర్ సిటిజెన్లకు వ్యతిరేకంగా అప్పీల్ చేయరాదు.

## -మద్రాస్ హైకోర్టు తీర్పు



**సూర్య జగిత్యాల టౌన్**

రెవెన్యూ డివిజనల్ అధికారులు సీనియర్ సిటిజెన్లకు అనుకూలంగా ఇచ్చిన తీర్పుల్లో కొడుకులు,కొడళ్లు,వారసులు ఆ తీర్పులకు వ్యతిరేకంగా అప్పీల్ చేయరాదని మద్రాస్ హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కె.రాజు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ కేసులో మద్రాస్ హైకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ బెనర్జీ, న్యాయమూర్తి సెంథిల్ కుమార్ ఇచ్చిన తీర్పు వివరాలను సీనియర్ సిటీజేన్స్ సమాచారం కోసం ఇలా వివరించారు.ఒక సీనియర్ సిటీజేన్ కొడుకు తనకి వ్యతిరేకంగా వచ్చిన తీర్పుపైన అప్పిలెట్ అధికారి అయిన కలెక్టర్ కు అప్పీల్ చేశాడు.అక్కడ కూడా సీనియర్ సిటీజేన్ కు అనుకూలంగానే ఆర్డీవో ఇచ్చిన తీర్పు సరైనదేనని తీర్పు ఇచ్చారు. తిరిగి ఆ కొడుకు మద్రాస్ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశాడు. అప్పీలను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఈ వయోవృద్ధుల రక్షణ చట్టంలో ట్రిబ్యునల్ తీర్పును తప్పు పట్టడానికి సీనియర్ సిటిజెన్ల పిల్లలకు ఏమాత్రం అవకాశం లేదని కనుక రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కోర్టు ఇచ్చిన తీర్పు పైన ప్రశ్నించడానికి వారికి ఎలాంటి హక్కులేదని పేర్కొంది.ఎందుకంటే సీనియర్ సిటిజెన్ల ఆస్తిని వారి పిల్లలు లేదా బంధువులు రిజిస్ట్రేషన్ చేసుకొని వారిని నిరాశ్రయులుగా చేస్తే సీనియర్ సిటీజేన్స్ వారి ఆస్తిని తిరిగి పొందడానికి వారికి హక్కు ఉంటు ఒదని తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం2007 లోని 23 లో చెబుతు ఒదని కనుక సీనియర్ సిటిజెన్లకు మాత్రమే ట్రిబ్యునల్ తీర్పులు వ్యతిరేకంగా వచ్చినట్లు అయితే వారికి అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చట్టం లోని సెక్షన్ 16(1)చెబుతోందని ఆ కొడుకు అప్పీల్ ను హైకోర్టు కొట్టివేసిందని హరి ఆశోక్ కుమార్ వివరించారు.




## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ధర్మపురి:**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిసగోని వెంకటేష్ (29) కొంతకాలం క్రితం బ్రతుకుదెరువుకై జగిత్యాల కు వెళ్లి అక్కడే డ్రైవర్ గా పనిచేస్తుండే వాడు. మద్యానికి బానిసైన అతను అప్పులపాలై ఏడాది క్రితం తన స్వగ్రామం తిమ్మాపూర్ కు చేరుకున్నాడు. ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసైన అతను జీవితం పై విరక్తి చెంది శనివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆదివారం జాతీయ రహదారి 63 రోడ్డు ప్రక్కన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ ఎదురుగ ఉన్న చెట్టు కి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య బిసగోని లావణ్య పిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

## పోలియో రహిత సమాజం కోసం పాటుపడాలి

### - మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి - లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



పోలియో రహిత సమాజంకోసం. ప్రతి ఒక్కరూ పాటుపడాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ మోతె వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి ఆదివారం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ పసి పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్కరూ మర్చిపోకుండా వేయించాలన్నారు. పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు కేటాయించి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కల పట్ల ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వాటి వల్ల ఎలాంటి ఇతర అనారోగ్యాలు రావని అందుకే ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించడమే కాకుండా తెలిసిన వారికి కూడా చెప్పి వేయించాలన్నారు. పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్, డా. జైపాల్ రెడ్డి,డాక్టర్ స్వాతి లక్ష్మణ్,సిబ్బంది పడాల మమత, మాదేశి శిరీషా,ఆశాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలోశ్రీ సీతారాముల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుసీతారామచంద్రులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కృష్ణారావుకు స్వామివారి తీర్థ ప్రసాదం వితరణ చేసి వేద ఆశీర్వచనం అందజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతోఅష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు కృష్ణారావు తెలిపారు .ఈ కార్యక్రమంలో వీ రితోపాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పెరుమాండ్ల సత్యనారాయణ, కో రుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,ఏలేటి మహిపాల్ రెడ్డి ,మ్యాకల నర్సయ్య , చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చయ్య, బెజ్జారపు శ్రీనివాస్ ,అబ్దుల్ హాఫీస్, ఇల్లేందుల రాజు తదితరులు ఉన్నారు.



## పేదింట విరిసిన విద్యాకుసుమం

**సూర్య,కోరుట్ల టౌన్**



అది ఓ నిరుపేద కుటుంబం. చేతి రాతనే నమ్ముకుని కుటుంబం తలరాతను మార్చాలనుకున్న ఓ ఆర్టిస్టు అన్నీ తానై కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఐదుగురు ఆడపిల్లలు పుట్టినా అధైర్యపడకుండా సరస్వతిని నమ్ముకుని వారిని ఉన్నత చదువులు చదివించాడు. తండ్రి నమ్మకాన్ని నిలబెడుతూ ఆ బిడ్డలు కూడా చదువుల్లో రాణించారు. అతనే కోరుట్ల పట్టణానికి చెందిన కొండ్లెపు రాజారాం. ఆర్టిస్టుగా పనిచేస్తున్న రాజారాం ఫ్లెక్సీ రాకతో తన ఉపాధికి ఇబ్బంది వచ్చినా తన పిల్లల చదువుకు ఇబ్బంది రానీయలేదు. ఈ క్రమంలోనే రాజారాం పెద్ద కుమార్తె కొండ్లెపు శరణ్య జేఎన్టియూలో బి.టెక్, ఎమ్ టెక్ పూర్తి చేసింది. జాతీయ స్థాయి నెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, బాసర ట్రిపుల్ ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసింది. తాజాగా గురుకుల డిగ్రీ ఉపన్యాసకురాలిగా ఎంపికైంది. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికైన శరణ్య తన కుటుంబానికి ఆశాదీపం అయింది. ఓ తండ్రి నమ్మకాన్ని నిలబెట్టి మరెందరికో స్ఫూర్తిగా నిలిచింది.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### -16 వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి

**సూర్య- కోరుట్ల**



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వపరంగా 0–5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. వార్డులోని అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడంతో పోలియో వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆదివారం రోజున పోలియో చుక్కలు వేయించుకొని వారికోసం ఆరోగ్య సిబ్బంది వార్డులో పర్యటించి ఇంటింటికి వచ్చి వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. ఎవరైనా వేసుకొని వారు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ధనంజయ్, ఆర్ పి పావని, ఆశా వర్కర్ కంబ రాధిక, అంగన్వాడీ టీచర్ ప్రభ, అంగన్వాడి ఆయా తిప్పిరి రాజనర్సు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని కొండపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎస్పీకి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంట ఎస్ ఐ గౌతమ్, ఆలయ ఛైర్మెన్ సామ్రాట్, అర్చకులు పెద్ద సంతోష్, మధు, చిన్న సంతోష్, ఆలయ సిబ్బంది ఉన్నారు.



## రాయికల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

**సూర్య, రాయికల్**

రాయికల్ పోలీస్ స్టేషన్ ను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ ని సందర్శించి,రికార్డులు పరిశీలించి,తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు.గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్, ఏఎస్ఐ దేవేందర్,పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు వేద్దాం నిండు జీవితాన్ని కాపాడుదాం

**సూర్య,కోరుట్ల టౌన్**

రెండు చుక్కలు నిండు జీవితాన్ని కాపాడుతాయని రెండు చుక్కలు వేసి నిండు ప్రాణాన్ని కాపాడి పోలియో రహిత సమాజాన్ని నిర్మి ద్దాం కోరుట్ల పట్టణ 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వపరంగా 0–5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించిందన్నారు. వార్డులోని అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడంతో పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చునన్నారు ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు ఆదివారం పోలియో చుక్కలు వేయించుకొని వారి కోసం ఆరోగ్య సిబ్బంది వార్డులో పర్యటించి ఇంటింటికి వచ్చి వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలియజేశారు ఎవరైనా వేసుకొని వారు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆశవర్కర్ గంగాధారి అన్నపూర్ణ,అంగన్వాడీ టీచర్ తిరుమల హిమగిరి,తోడేటి స్వప్న చిన్నారుల తల్లిదండ్రులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పిల్లలకు పోలియో సోకకుండా వుండే విధంగా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా ఐదేళ్ల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని మాతా,శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి భాధ్యత అని , భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికి మనం జాగ్రత్తగా ఉండాలని, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. మార్చి 3న పోలియో ఆదివారంగా పరిగణించి జిల్లా వ్యాప్తంగా 381 పోలియో చుక్కలు వేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4040 పోలియో వాయిల్స్ ను అన్ని



కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని, బస్ స్టేషన్, రైల్వే ప్రాంగణాలలో సైతం 24 పోలియో ట్రాన్సిట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో వలస కార్మికులు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికుల కోసం 149 ప్రాంతాలను గుర్తించి అక్కడికి 24 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, వీటిని ప్రజలు వినియోగించుకుంటూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే తెలిపారు. 90 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలకు పోలియో చుక్కలు పోలియో కేంద్రాల ద్వారా ఆదివారం అందిస్తామని , అనారోగ్య, ఇతర కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోని పిల్లల కోసం వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి మార్చి 4 ,5 తేదీలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి వార్డుకు వెళ్లి తనిఖీలు చేపట్టి పేషెంట్ లను కలిసి వారీ ఆరోగ్య పరిస్థితులను, హాస్పిటల్ సదుపాయాలను అడిగి తెలుసుకొని, ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచుతూ, పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంభందిత వైద్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి.. నిండు మనసుతో ఆర్థిక సహాయం.

**- రూ 50 వేల ఆర్థిక సహాయం అందించిన వైద్యులు స్రవంతి ప్రశాంత్ రెడ్డి.**

**- ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబం.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నిరుపేద కుటుంబానికి నిండు మనసుతో రూ 50 వేల ఆర్థిక సహాయం అందించి వైద్యులు పచ్చిక ప్రశాంతి శ్రీకాంత్ రెడ్డి దంపతులు గ్రామస్తులతో మన్ననలు పొందుతున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన నిమ్మ రవి ఇటీవల అకాల మరణం చెందాడు. అతని భార్య కోమల వికలాంగురాలు కావడంతో వారికి ఉన్న ఇద్దరు కూతుళ్ల పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతుంది. గమనించిన ఆ గ్రామానికి చెందిన డాక్టర్లు పచ్చిక శ్రీకాంత్ రెడ్డి ప్రశాంతి దంపతులు, పచ్చిక సదాశివరెడ్డి సుగుణ దంపతులు ఆదివారం రూపాయలు మృతుని భార్య కోమలకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి ఇద్దరు కూతుర్లు సాత్విక, శ్రావితలు చదువులో ముందంజలో ఉండగా వారు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత అడ్డు వస్తుందని తమ వంతు సహాయం చేసినట్లు డాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి స్రవంతి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు డాక్టర్ల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న వీరి కుటుంబాన్ని మరింత ఆదుకోవడానికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎవరైనా దాతలు ముందుకు రావాలని ఆ గ్రామ మాజి సర్పంచ్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం లు కోరారు. గ్రామ అభివృద్ధిలో తమ వంతు ఆర్థిక సహాయం చేస్తూ, నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తున్న పచ్చిక కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల భాస్కర్, తిప్పని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు.. నూరేళ్ల రక్షణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

చిన్నారులకు వేసే పోలియో రెండు చుక్కలు వారి నిండు నూరేళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ ,జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి, తాహసిల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, లు అన్నారు. ఆదివారం పోలియో దినోత్సవ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పలుసు పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యతని భారతదేశం పోలియో రైతు దేశంగా ప్రకటించిందని మనమందరం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు వేయించాలన్నారు. గతంలో ప్రపంచవ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలందరూ భయపడే వారన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు తెలిపారు. అనారోగ్య కారణాలవల్ల ఇతరత్రా కారణాలవల్ల పోలియో చుక్కలు వేయించుకొని పిల్లల కోసం వైద్య బృందాల ఏర్పాటు చేసి మార్చి 4 ,5న ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ తప్పనిసరి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కలు వేయించు అంగవైకల్యాన్ని జయించు

**- పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని సీతంపల్లె గ్రామంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యాన్ని జయించాలని, జీరో సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు అంగవైకల్యం ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో చుక్కలను పసిపిల్లలకు వేయించాలని, అంగవైకల్యాన్ని దూరం చేయాలని అన్నారు. అడవి శ్రీరాంపూర్ లో ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ పసిపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. సర్వారం లో ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్ రెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వివిధ గ్రామాలలో ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు ప్రభుత్వం నిర్ణయించిన పోలియో చుక్కల కేంద్రాలలో ఉంటూ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ముత్తారం మండలంలో 1951 మంది పసిపిల్లలు ఉండగా 1913 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకున్నారు. పోలియో చుక్కలు వేయడం 98 శాతం పూర్తయినట్టు వైద్యాధికారి అమరేందర్ రెడ్డి తెలిపారు. అందుబాటులో లేని పసిపిల్లలకు సోమవారం నుండి ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తూ పోలియో చుక్కలు వేస్తామని, 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్స్ అధికారి నరసింహారెడ్డి, సూపర్వైజర్స్ వీరేశం, లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉస్మానియా ప్రొఫెసర్ డా. నతానియేలు.

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి పార్లమెంట్ నుండి ఇప్పటివరకు స్థానికేతరులు ఎన్నికకావడం వల్లే అభివృద్ధికి నోచుకోలేదని ఓదెల మండలం కొలనూర్ వాస్తవ్యులు, ఉస్మానియా ప్రొఫెసర్ డా. నతానియేలు అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానికుడిగా వచ్చే ఎన్నికలలో పెద్దపల్లి ఎంపీ బరిలో ఉంటానని తెలిపారు. స్థానికేతర నాయకుల వల్ల పెద్దపల్లి పార్లమెంట్ అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. ఈప్రాంత నదులు, జలాలు, సహజ వనరులపై అవగాహణ ఉందని, ప్రజల అభీష్టం మేరకు విధ్య, వైద్య, ఉపాధి రంగాలను అభివృద్ది చేస్తామని భరోసా ఇచ్చారు. విద్యావంతులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు , యువత తన గెలుపునకు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. సమావేశంలో డా. ఏకు తిరుపతి, కర్రె మహేందర్ రెడ్డి, మార్వాడి సుదర్శన్, జంగ మహేందర్ రెడ్డి, బత్తుల చంద్రమౌళి, దొడ్డె బాపు, కర్రె రవీందర్, కోరుకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.





## సూర్య పెద్దపల్లి



## ఉద్యోగుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి**

ఈనెల 31న పెద్దపల్లి మండలం నిట్టూర్ గ్రామంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మన ఊరు- మన జ్యోతి - మన ఉద్యోగులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పూలే-అంబేద్కర్ సేవారత్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అయా కార్యక్రమాలకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోగుల వెంకటేశం, మల్లయ్య, ఎంపీటీసీ దొంత రాజయ్య, గుండేటి ప్రభాకర్, కుక్క వెంకట స్వామి, క్యాదాసి రాజేశం, బొంకూరి రాజేశం, పొనగంటి రాజనర్సు, దాసరి రామస్వామి, కల్వల ఐలయ్య, లింగమల్ల సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి డ్రైనేజీ కొరకు 22 గుంటలు భూసేకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సింగరేణి డ్రైనేజీ నిర్మాణం కొరకు 22 గుంటలు భూమి తీసుకోవడానికి భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ గెజిట్ విడుదల చేశారు. నూతన లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ నుండి ప్రభుత్వ పాఠశాల మీదుగా డ్రైనేజీ నిర్మించనున్నారు. ఈ క్రమంలో డ్రైనేజీ కోసం ఈ భూసేకరణ చేస్తున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ కు 60 రోజుల్లో అర్జీలు సమర్పించుకోవచ్చు.

## వరాల దేవుడు ఆది వరాహ స్వామి.

**-అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, డిఏఓ తూము రవీందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివరాహస్వామి వరాల దేవుడు ఆది వరాహ స్వామి అని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, మంథని ఆర్డీఓ కార్యాలయపు డిఏఓ తూము రవీందర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మరియు ఆర్డిఓ కార్యాలయం డిఏఓ తూము రవీందర్ కుటుంబ సభ్యులచే ఆదివరాహస్వామి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకం చేశారు. అలాగే వేద పండితులు వారికి ఆహ్వానించి అభిషేకం చేసి కంకణం కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమాన్పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి మహిమగల స్వామి అని కోరికలు తీర్చే స్వామి అని వారు పేర్కొన్నారు. వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ సుధాటి కోటేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు ఉమాదేవి, వంశీకృష్ణ, అమూల్య, లక్ష్మి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలి..

**- బొంకూరి సురేందర్ సన్నీ..**

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లాకు స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు పేరు పెట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ కోరారు. శ్రీపాద రావు 87వ జయంతిని అధికారికంగా నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు విశేష సేవలందించిన శ్రీపాద రావు పేరున శ్రీపాదపెద్దపల్లి జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రిని దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# అ 'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వీణవంక:**

అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి. 48 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది. స్నేహ పరిమళాలతో ఆనందంగా... పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వీణవంక మండల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1975 – 1976 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వీణవంక లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలిం



గనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటు ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. అనంతరం తోటి విద్యార్థి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, గంగాడి లింగారెడ్డి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మహాకళ రామ్ గోపాల్ రెడ్డి, మాడ మల్లారెడ్డి, యాళ్ల సుధాకర్ రెడ్డి, జయప్రద, చూడమని, సంపత్ కుమార్, లింగారెడ్డి, నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి రాజయ్య, జగదీశ్వర్, జయప్రకాష్, సురో శ్రీనివాస్, కనకయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. హుజురాబాద్ డివిజన్ లోని చెల్పూరు, చల్లూరు, వీణవంక, ఇల్లంతకుంట, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలు, హుజురాబాద్, జమ్మికుంట పట్టణ పరిధిలోని వార్డులలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా 22,653 మంది పిల్లలకు గాను 21,657 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. డివిజన్ లో 185 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయగా 800 మంది సిబ్బంది పాల్గొన్నారు. 20 రూట్లలో 10 మొబైల్ టీములు పని చేశాయని ఆయన తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో వేయించుకొని పిల్లల కు అప్పట్లో వెయ్యడానికి గాను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సోమ, మంగళ వారాలలో ఇంటింటికి తిరిగి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు. ఇటుక బట్టీలు, రైస్ మిల్లులలో పనిచేసే కూలీలు వ్యవసాయ వలస కూలీలు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసినట్టు ఆయన తెలిపారు. సిద్ధార్థ నగర్ లో పీవీ సేవా సమితి నాయకులు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జరీనా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, చంద్ర లీల, సాగి వీరభద్ర రావు, వెంకట్ రెడ్డి, మనోజ్ కుమార్, కొన్ని రాజిరెడ్డి, సంపత్ రావు, పోల్సాని శ్రీనివాసరావు, రాజమౌళి, అంబరీష్, శివప్రసాద్, రవీందర్ పాల్గొన్నారు.

## జమ్మికుంటలో పల్స్ పోలియో విజయవంతం

**సూర్య, జమ్మికుంట రూరల్**



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులు, 4 రూట్ సూపర్ వైజర్, 1 మొబైల్ టీం డాక్టర్ ఫర్హాన్ ఉద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మున్సిపల్ పరిధిలోని ఐ రిస్క్ ప్రాంతాలు అయినా ఇటుక బట్టీలు, పత్తి మిల్లులు, పౌల్ట్రీ ఫార్మ్ ద్వారా 0 – 5 సంవత్సరాల లోపు పిల్లలు 5048 మందికి గాను 4795 మంది పిల్లలకు అనగా 95 శాతం మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పోలియో చుక్కలు వేసకొని మిగతా పిల్లలకు 4, 5 తేదీలలో 80 టీమ్ లతో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పిల్లలందరూ (0–5) సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, పాత మున్సిపల్ ఆఫీసులో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ పెద్దంపల్లి గ్రామం ప్రైమరీ స్కూల్లో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ హుజురాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్స్ పరహానుద్దీన్, హిమబిందు, సంధ్యారాణి, మహోన్నత, సంధ్య, చందన, కార్తీక్, సాజిద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పంజాల ప్రతాప్ గౌడ్ హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్ వైజర్లు రత్నకుమారి, స్వరూప, అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశాలు, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం

### - బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పిలుపునిచ్చారు.ఎంపీ అభ్యర్థి గా మొదటి జాబితా లో టికెట్ పొందిన సందర్భంగా మండలంలోని బీజేపీ శ్రేణులు కొత్తపల్లి గ్రామంలో టపాసులు పేల్చి,మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ని మూడవసారి ప్రధాని గా చూడాలని దేశ ప్రజలందరూ వేచి చూస్తున్నారని పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గుర్తింపు తెస్తున్న మోదీ నాయకత్వాన్ని బలపర్చేవిధంగా కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ ను గెలిపించేవిధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,ఎడ్ల భూంరెడ్డి, కోతి రాజు, కందుకూరి ఈశ్వరాచారి, జాడి రవళి, నేరెళ్ల శ్రీనివాస్,వేనెంక రమేష్, పెండోట అనంతాచారి,రేగూరి సుగుణాకర్, దూల్గుంటి శేఖర్ రెడ్డి, గుండోజు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి ల్యాండ్స్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఎంపీ ల్యాండ్ నిధులతో 22వ వార్డు లోని కాకతీయకాలనీలో, 15వ వార్డులోని బృందావన కాలనీలో, బోర్నపల్లి గ్రామంలోని 14 వార్డులో ఆదివారం పలు అభివృద్ధి పనులకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క వార్డులో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాంతి కపోతంగా పావురాలను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీటెక్ సెంకండ్ ఇయర్ చదువుతున్న శ్వేత సంజయ్ ముచ్చటిస్తూ సూర్యుడు ఉదయించేది ఎంత నిజమో నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని అవుతారు అంటూ ఆనందాన్ని వ్యక్తం చేసింది. అనంతరం ఇంద్రనగర్ బీసీ కాలనీలో ఇటీవల ఫ్రిడ్జ్ పేలి ప్రమాదానికి గురైన నాంపల్లి సుమన్ ఇంటిని పరిశీలించి భరోసా ఇచ్చారు. ఇందిరానగర్ రోడ్డులో వెంకటేష్ – ఇందుశ్రీ దంపతుల కుమారుడు అద్విక్ పుట్టిన రోజు వేడుకల్లో సంజయ్ పాల్గొనగా ఆయనతో సెల్ఫీలు దిగేందుకు యువత, మహిళలు పోటీపడ్డారు. హుజురాబాద్, ఇప్పల నర్సింగా పూర్ లో బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగి గ్రామంలోని హనుమాన్ దేవాలయంను దర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పైళ్ల వెంకట్ రెడ్డి, రమాదేవి, మాసాడి స్వరూప, ముత్యంరావు, నల్ల లక్ష్మీ, సుమన్, పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శులు పల్లెని దేవేందర్ రావు, వోడ్నాల విజయ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బోరగాల సారయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల వేణు, ఎస్సి మోర్చా ఉపాధ్యక్షుడు తూర్పాటి రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, నల్ల సుమన్, సత్యనారాయణరెడ్డి, యాళ్ళ సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, మండల సాయిబాబా, మధిర రమేష్, బండి సాయికృష్ణ, తేలుకుంట్ల శ్రీనివాస్, పుల్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు డీఎస్పీ విచారణ.

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన నాయిని ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన చింతకింది రామచంద్రం అనే వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఐలాపూర్ గ్రామానికి చెందిన చింతకింది రామచంద్రం అనునతడు ఇటిక్యాల గ్రామ శివారున గల భూమి విషయంలో అతనికి మరియు ఇటిక్యాల కి చెందిన మాదిగ కులస్తులకు తగాదాలు ఉన్న వనీ, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో రామచంద్రం జేసిబి సాయంతో భూమిని చదును చేస్తుండగా,ఆపడానికి వచ్చిన వ్యక్తులను కులం పేరుతో దూషించగా,నాయిని ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**గ్రామంలో డిఎస్పి విచారణ..**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణలో భాగంగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ గ్రామంలో విచారణ చేపట్టారు.సంఘటన స్థలానికి వెళ్లి సాక్షులను విచారించి,కేసు వివరాలను నమోదు చేసుకున్నారు.వీరి వెంట ఎస్సై అజయ్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## నిండు జీవితానికి రెండు చుక్కలు..

**సూర్య ఇబ్రహీంపట్నం**

చిన్నారుల ఆ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ జాగాల భీమేశ్వరి అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపిటిసి రాములు కో ఆప్షన్ నెంబర్ చిన్నారెడ్డి వైద్యాధికారి డాక్టర్ హరీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పోలియో రహిత సమాజాన్ని నేర్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని జగిత్యాల జిల్లా ఇమ్యూనికేషన్ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా 28 పోలియో బూతులు, ఐదు మొబైల్ టీం లు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదురు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసులు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అబ్జర్వర్ కటకం శంకర్ తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, నర్సింగ్ అధికారి రాజేందర్ ,హేమలత పిహెచ్ఎన్ సూపర్వైజర్లు కృపాకర్, ఉష, సుశీల, లక్ష్మణ్ ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు

## చల్లూరు లో ఓటరు అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర, ఆదర్శ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కో – ఆర్డినేటర్ వెంకట రాంబాబు మఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, యూత్ సభ్యులు భార్గవ్, నాగరాజు, అజయ్, శేఖర్, అనిల్, సతీష్, శ్రీను, రఘువరన్, రాహుల్, అంజి, అరుణ్, శ్రీకాంత్, గణేష్, అఖిలేష్, శివ, మహేష్, షోయబ్, సాయిదీప్, అభిలాష్, కుమార్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వేడుకలు కార్యక్రమానికి హాజరు

**సూర్య రుద్రంగి**

విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా




హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు తమకు అనువైన నైపుణ్యాన్ని ఏర్పరచుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గర పడుతుండటంతో కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటి వద్ద ఎక్కువ సమయం ఫోన్ లు ఇవ్వకుండా వారు ఎక్కువ సమయం చదివే విధంగా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ



విప్ ఎమ్మెల్యే ఆదర్శ్ శ్రీనివాసులు పాఠశాల యజమాన్యం శాలువాతో సత్కరించి మెమోం ాండాన్ని అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతి ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత– మనోహర్, నాయకులు బైరి గంగమల్లయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు ఎలిగేటి నరేష్, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులుపాల్గొన్నారు.




## ఎన్నికల ముందే మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్లమెంటు ఎన్నికలకు ముందే మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించాలని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన సమావేశం ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం పాటుపడాలని గతంలో ప్రభుత్వానికి విన్న వించిన ఫలితం లేదని పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పోరాటం చేస్తున్నామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వారి మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని కోరారు. వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి మున్నూరు కాపులను గౌరవించాలని వారు అన్నారు.జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు,మంత్రి కొండ సురేఖ, మంత్రి సీతక్క లు మున్నూరు కార్పొరేషన్ కు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర యూత్ అధ్యక్షులు బండి సంజయ్,ఎడ్ల రవి,ఆర్ వి.మహేందర్ కుమార్,చింతపండు మహేందర్, నీలి శంకరయ్య,కల్లూరి రాజు,అగ్గి రాములు, దుమాల రవి పాల్గొన్నారు

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

**- వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య**

**సూర్య రుద్రంగి**



5 సంవత్సరాల లోపు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును ఆరోగ్యవంతంగా చేయాలని వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో మండల వైద్యాధికారి సంతోషకుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించా రు. మండల కేంద్రంలో వైద్యాధికారులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. మానాల గ్రామంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును ఆరోగ్యవంతంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు, వైద్యాధికారులతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం, తడగొండ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిధిగా హజరై పోలియో చుక్కల పంపిణి ప్రారంభించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5ఏళ్ల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, నిండు జీవితానికి, బంగారు భవిష్యత్తుకి బాటలు వేయాలన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీటీసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ అధికారి బొంగుని గణేష్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఏఎన్ఎం వసంత కార్యదర్శి మల్లేశం, తుంగపల్లి మధు, ఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.



## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ఆదివారం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఇల్లందుల బాలయ్య,ఉపాధ్యక్షులు లింగాల బాబు, ప్రధాన కార్యదర్శి మానాల నారాయణ,కోశాధికారి ఇల్లందుల పరశురాం,సలహాదారుడు తాళ్ల పెల్లి పరుశురాం,నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి మా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సంఘం సభ్యులు తదితరులున్నారు.

## బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కుటుంబాన్ని పరమార్శించిన డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

**సూర్య బోయినపల్లి**

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి వాళ్ల తండ్రి మాంకాళి ఎల్లయ్య గత 15 రోజుల క్రితం బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి లో మరణించగా వారి కుటుంబాన్ని బిఎస్పి రాష్ట్ర అద్యక్షులు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరమార్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని దైర్యం చెప్పరు. బహుజన ఉద్యమానికి గొప్ప నాయకులను అందించిన ఎల్లయ్య మృతి తీరని లోటని ఆయన అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేక్షురాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఎల్లయ్య కుటుంబానికి ఎల్లప్పుడు బిఎస్పి వెన్నంటి ఉంటుందని ఆయన తెలుపారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శులు దొడ్డె సమ్మయ్య, రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లాల శ్రీనివాస్ ,జిల్లా అద్యక్షులు మేకల రవిందర్ పలువురు బిఎస్పి నాయకులు ఉన్నారు.






## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య తంగళ్ళపల్లి**



సారం పెల్లి గ్రామానికి చెందిన బొప్పెన పరశురాములు కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా, వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ మునగల రాజు.పిల్లల చదువుకు సంబంధించిన సహాయ సహకారాలు ప్రభుత్వపరంగా అందిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , కునవేణి వినోద్ , సిరిసిల్ల దేవదాస్ , బొప్పెన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య తంగళ్ళపల్లి**



నర్సింహులపల్లె గ్రామములో నర్సింహుల చిన్న చెరువు నిండి మత్తడి దుకి బాలమల్లు పల్లె సొమయి చెరువు లోకి వెళ్తున్న రంగ నాయక సాగర్ జలాలు.ఈ సందర్భంగా మత్తడి దగ్గర పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి, రంగనాయక సాగర్ నుండి జలాలు పల్లెల్లోకి విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన రైతులు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరినేని రాము, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవాటి మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డిమల్ల నర్సయ్య,మహిమల రాజు, బ్రాహ్మణ పల్లి తిరుపతి,రెడ్డిమల్ల చంద్రం,వేల్పుల శ్రీను,ద్యాగా పర్షరములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ విజయవంతం చేయాలి

**సూర్య వేములవాడ**



ఈనెల 7వ తేదీన వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిం చనున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న గుడి పార్కింగ్ స్థలంలో నిర్వ హించే సభ ప్రాంగణాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికా రులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కే కే మహేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణతో పాటే ఆరోగ్యం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి కరాటే ఎంతో దోహదం చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కరాటే శిక్షణ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పట్టుదల ఆత్మస్థైర్య%శ%,మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధ విద్యలలో తమ పిల్లలను నైపుణ్యం సాధించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు , ఆశీస్సులు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రాత్రి IDOC సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, ఆర్డీఓల బదిలీ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిత్త శుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం, మంచి పనులు నిర్వహించడం ద్వారా అభినందించడం జరుగుతుందని అన్నారు. అధికారులు, సిబ్బంది సమిష్టి సహకారంతో శాసన సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు, వరి ధాన్యం సేకరణ, సి.ఎం.ఆర్., ఎన్నికల నిర్వహణ, ధరణీ, తదితర పనులను అధికారులు సమన్వయంతో టీమ్ వర్క్గ విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తి తో బదిలీ అయిన ప్రాంతంలో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ, అందరి సహకారంతోనే విధులు నిరవహించడం జరిగిందని, గ్రూప్ 1 పరీక్షలు, ఎన్నికలు, సి.ఎం.ఆర్., సక్రమంగా నిర్వహించామని, ఇదే స్ఫూర్తితో ఇకముందు పనిచేసి మంచిపేరు గడించాలని తెలిపారు. బియ్యం సేకరణలో మిల్లర్ల పై కటినంగా వ్యవహరించి లక్ష్యాలను సాధించామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, టీమ్ వర్క్ తో పనిచేయడం జరిగిందని అన్నారు. కష్టపడి పనిచేసే విధంగా అధికారులు ఉండాలని, మొదటి సారి ఎన్నికలను నిరచించడంలో తనకు మంచి గైడెన్స్ లభించిందని తెలిపారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న వారిని శాలువ, మేమొంటో లతో సత్కరించారు. బి.ఎస్.లత, ఆర్డీవోలు రాజేశ్వర్, నరసింహ మూర్తి, DWO భాస్కర్, అదనపు drdo sudheer, కార్మిక శాఖ సహాయ కమిషనర్ రాజేశ్వరమ్మ, లను సత్కరించారు. అలాగే బదిలీ పై వచ్చిన ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ఆనంద్ కుమార్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు డా. శ్రీధర్, tngo అధ్యక్షులు శశిధర్, తహాశీల్దార్ ల సంఘం అధ్యక్ష్యులు వకీల్, మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు, prtu సంఘం ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

### నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న

# బీఆర్ఎస్ పార్టీ మేయర్, పలువురు కార్పొరేటర్లు

## - మేయర్‌తో పాటు మొత్తం 15 మంది చేరికకు ముహూర్తం ఖరారు
## - మరి కొంతమంది చేరేందుకు సిద్ధంగా ఉన్న విముఖత వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



బీఆర్ఎస్ పార్టీకి చెందిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు మొత్తం 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సోమవారం ముహూర్తం ఖరారైంది. వాస్తవంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు గాంధీభవన్ కు వెళ్లిన మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్, మాజీ కేంద్రమంత్రి దీపాదాస్ మున్షీ అందుబాటులో లేకపోవడం తో వెను తిరిగారు. మళ్లీ సోమవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో మేయర్, పలువురు కార్పొరేటర్లు హైదరాబాదులోని పెద్దమ్మ గుడిలో పూజా కార్యక్రమం అనంతరం నేరుగా సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి, ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకొని అక్కడి నుంచి గాంధీభవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అయితే వాస్తవంగా మేయర్‌తో పాటు 17 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి ఉండగా, తాళ్ల అమృతమ్మ, జనగామ కవిత సరోజిని కి చెందిన డివిజన్ ల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మొదలైంది. ఆ డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఇద్దరు కార్పొరేటర్ ను చేర్చుకుంటే తాము పార్టీ వీడాల్సి వస్తుందంటూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుక వెళ్లడంతో ఆ కార్పొరేటర్ లను పార్టీలోకి వద్దు అని ఎమ్మెల్యే చెప్పారు. అసలు విషయానికి వస్తే నగర మేయర్ తో పాటు మరి కొంతమందిని మాత్రమే పార్టీలోకి రావాల్సిందిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆహ్వానించగా, ఒక్కసారిగా సంఖ్య 17 కు చేరింది. ఇందులోనుండి ఇద్దరినీ ఇంటికి పంపించగా, నగునూరి సుమలత రాజు, ముదాం శ్రీనివాస్, గాదం విజయనందు, కాల్వ శ్రీనివాస్ ను మొదటగానే రాజ్ ఠాకూర్ వద్దు అని తేల్చి చెప్పగా, కో-ఆప్షన్ సభ్యులుగా ఉన్న తానిపర్తి విజయలక్ష్మి గోపాల్ రావు, వంగ శ్రీనివాస్ గౌడ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉవ్విళ్లూరుతు న్నప్పటికీ వీరిని చేర్చుకోవడానికి రాజ్ ఠాకూర్ పూర్తిస్థాయిలో విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీరు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన రాజ్ ఠాకూర్ కు పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా పనిచేయడంతో పాటు, వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ కి పూర్తిస్థాయిలో నష్టం చేసిన వారిని పార్టీలోకి చేర్చుకొమ్మని ఒక దశలో మంత్రి శ్రీధర్ బాబు సిఫారసు చేసినా మీకు దండం.. వాళ్లు వద్దు సార్... అని రాజ్ ఠాకూర్ చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మేయర్ అనిల్ కుమార్ తో పాటు కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, మహాలక్ష్మి తిరుపతి, రమాదేవి శ్రీనివాస్, నీలం పద్మ గణేష్, శంకర్, కల్వల శిరీష సంజీవ్, ఇంజపురి పులేందర్, దొంతు శ్రీనివాస్, దుబాసి లలిత మల్లేష్, జెట్టి జ్యోతి రమేష్, బాల రాజ్ కుమార్, మేకల సదానందం, కొమ్ము వేణు, పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించటమే ప్రభుత్వ సంకల్పం

## - మానకొండూరు శాసనసభ్యులు : డా. కవ్వంపల్లి సత్యనారాయణ



**సూర్య - మానకొండూర్**

మండలంలోని ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.మానకొండూరు గ్రామ పంచాయతీ ఆవరణలో పోలియో దినం సందర్భంగా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిన్నారులకు రెండు చుక్కల పోలియో చుక్కలు వేసి కార్యక్రమం అని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానకొండూర్ మండలంలో 3,200 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. 0 - నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.సోమ, మంగళవారాల్లో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని వందకు వందశాతం చిన్నారులను ఒక్కరు కూడా తప్పిపోకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు, వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. ఎం. నర్సయ్య, పిఓ డా. శిల్ప, డా. అలేఖ్య,డా. మైథిలి, సిహెచ్ఓ రాజు నాయక్,నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గసికంటి సంపత్, రామిడి తిరుపతి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకొండ శంకర్, మర్రి ఓదెలు, బోళ్ల మురళీధర్, చర్లపల్లి నర్సయ్య, తిరుపతి గౌడ్, కొండ్ర సురేష్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఐక్య ఉద్యమాలతోనే కావుల రాజ్యాధికారంగా

# టీఎంకేజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ ఆత్మీయ సత్కారం

## -టీఎంకేజేఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ -బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకుంట విఠల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఐక్య ఉద్యమాలతోనే కావులు రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని దీనికోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకుంట విఠల్ అన్నారు. కరీంనగర్ లోన శుభమంగల్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం తెలంగాణ మున్నూరుకావు. జర్నలిస్ట్ ఫోరం రాష్ట్రకార్యవర్గ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ వటేల్ అధ్యక్షత వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింత కుంట విఠల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో మున్నూరుకావులు పాత్ర కీలకమైంద న్నారు. నీరు, నిధులు, నియమాకాలు వస్తాయన్న ఆశతో ఉద్యమాన్ని ప్రాణాలు పణంగా పెట్టి పోరాడితే సాధించుకున్న రాష్ట్రన్ని అదోగతి చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావులు మౌనంగా ఉన్నంత వరకు ఎలాంటి రాజ్యాధికారిన్ని సాధించుకునే పరిస్థితి ఉ ండదన్నారు. పాలక వర్గాలు కావుల దగ్గరకు వచ్చి ప్రాధయవడాల్సిన పరిస్థితి కల్పించలన్నారు. ఎక్కువ జనభా ఉన్న బీసీలు ఎన్నో సార్లు అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉన్న అగ్రవర్ణలా పెద్దరికం వల్ల చేజారిపోయిందన్నారు. -ముఖ్యమంత్రి స్థాయి వదువులను కూడా వదులుకున్న సందర్భలు ఉన్నాయన్నారు. మున్నూరుకావులు ఇదే తరహాలో ఐక్యంగా ఉంటే రానున్న మూడేళ్లలో బలమైన శక్తిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక చైతన్యాన్ని తీసుకచ్చినప్పుడే కావులు బలపడుతారని, కావులను మరో ఉద్యమానికి ఉసి గొల్పేందుకు సిద్ధం కావాలన్నారు. మున్నూరు కావుసంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బండి వద్మ మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కావులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప వారి భవిష్యత్ పట్ల ఏ నాయకులు శ్రద్ధ చూపడం లేదన్నారు. మహిళలతో పాటు మున్నూరు కావుల్లో అన్ని విభాగాలతో కలిసి జేఏసీ గా ఏర్పడి ఉద్యమానికి రూపకల్పన చేయలన్నారు. కావుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేసినప్పుడే ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ మున్నూరు కావు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఏ మాత్రం శ్రమించని వ్యక్తులే అధికారం సాధించి తమ వబ్బం గడువు కుంటున్నారని ఆరోపించారు. జనబాలో సింగిల్ డిజిట్ దాటని వర్గాలే మొదటి నుంచి బీసీలను అనగదొక్కుతు రాష్ట్రన్ని పాలిస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించిన మున్నూరు కావు సంఘ నాయకులను మనంగా సన్మానించారు. ఫోరం క్యాలెండర్ ను ఆవిష్కరించ డంతో పాటు పటేల్యేరీత్వేర్స్ లోగోను విడుదల చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ వైద్యులు సాయినరేందర్, రాజ్కు మార్, మాజీ బారసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం రాజీరెడ్డి కవి వసుల రవి కుమార్, మాజీ తహసిల్దార్ కొట్టె వెంకటనారా యణ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మామిండ్ల రమేశ్వటేల్, ప్రముఖ ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, ఆకుల ప్రభాకర్, ఉప్పు తిరుపతి, పత్యం వసంత, సుదీర్, ఉద్యోగల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ , రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గంట విజయ్ కుమార్ ,సీనియర్ రిపోర్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

**రాష్ట్ర కార్యవర్గానికి ఘన సన్మానం..**

ఇటీవల హైదరాబాద్లో రాష్ట్ర సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకావు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యవర్గాంలో అవకాశం పోందిన కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యాక్షులు గా కామినేని మధుసుదన్, రాష్ట్ర కార్యదర్శులుగా ఏబూసి శ్రీనివాస్, దూలూరి జగన్మోహన్. అర్గనైజింగ్ సెక్రటరీగా అట్టపల్లి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర కార్యదర్శిగా జే. సుమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోకల మధు, బొమ్మడి విజయకుమార్, సిరిసిల్లా జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా నూగురి మహేశ్, కార్యదర్శి గదిల ప్రవీణ్, ఎడ్ల చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పుల ప్రసాద్ జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర . కార్యదర్శిగా పాముల సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎర్రం చందనకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముస్కు లక్ష్మి నారాయణ,గండ్ల వేణుగోపాల్, కు నియమకపత్రాలు అందజేయడంతో పాటు శాలువతో ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘనసన్మానికి భారీగా తరలిరావాలి

**- ఉమ్మడి జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక**

**సూర్య - మానకొండూర్ :**

గౌడ జాతి ముద్దుబిడ్డ, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఈనెల 10వ తేదీన బొమ్మకల్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమ కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, గుడాల మహేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యల



పరిష్కారం కోసం పాటుపడడమే కాకుండా గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిష్కరించడంలో ముందున్న నేత పొన్నం అని కొనియాడారు. గౌడ పేద విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో మూడున్నర కోట్ల రూపాయలతో వసతి గృహాన్ని నిర్మించిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని గుర్తు చేశారు. గౌడ కుల బాంధవులు ప్రభాకర్ గౌడ్ చేస్తున్న విశేష కృషిని అభినందిస్తూ వారిని గౌరవించుకోవడం కోసం మార్చి 10వ తేదీన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి గౌడ సంఘాల ఐక్యవేది ఆధ్వర్యంలో ఘన సన్మాని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ కుల బాంధవులు అందరూ వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పంజాల రాజయ్య గౌడ్, చర్లపల్లి నర్సయ్య, గుడాల శ్రీనివాస్, బుర్ర రాజేందర్ ,ఎరుకల శ్రీనివాస్, పైడిపల్లి తిరుపతి ,వంగల మల్లేశం గౌడ్, మల్లయ్య ,బుర్ర శ్రీధర్, రావుల రవి గౌడ్, మల్యాల రాములు, నల్లగొండ తిరుపతి, గుడాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జాతియ యువజన అవార్డు గ్రహిత అలవాల విష్ణు**

**సూర్య, చొప్పదండి**



చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేసి, పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు అన్నారు. ఆదివారం గోపాల్ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో ఇమినైజేషన్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో టీకాలు వేయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పల్స్ పోలియో టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గ్రీష్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, జ్యోతి, మంజుల, పద్మజ, యువకులు నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**



రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 3న నిర్వహించిన పల్స్ పోలియో కార్య్ర కమంలో భాగంగా ఇల్లంద కుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీ దాస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. ఈ రెండు పోలియో చుక్కలు వేయించడం వల్ల వారికి భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా వారికి బంగారు భవిష్యత్తును ఇవ్వడమే కాకుండా పోలియో రహిత సమాజాన్ని నిర్మించే వాళ్ళమవుతామన్నారు. ఇంకా ఎవరైనా పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోలేని వారిని గ్రామంలో డోర్ డోర్ కు సర్వే చేసి వారిని గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలను వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, బోయినపల్లి**

మార్చ్ 3వ తేదీ 2024 సంవత్సరంలో కరీంనగర్ జిల్లా గంగాధరలో తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు సైదా ఖాన్ నేతృత్వంలో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సర్వ సభ్య సమావేశంలో కరీంనగర్ జిల్లా సభ్యులంతా ఏకగ్రీవంగా కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. తెలంగాణ సంచార ముస్లిం తెగల సం ఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగా మహమ్మద్ పాషా, ఉపాధ్యక్షులుగా సయ్యద్ హాజీ హుస్సేన్, మహమ్మద్ జాఫర్, షేక్ రఫీఖ్, కార్యదర్శి గా మహమ్మద్ నజీర్ హుస్సేన్, సహాయ కార్యదర్శులుగా షేక్ గౌస్, మహమ్మద్ హుస్సేన్, కోశాధికారిగా మహమ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులుగా షేక్ సలా, షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ మదార్, మహమ్మద్ సత్తార్, షేక్ ఉస్మాన్, మహ మ్మద్ చాంద్, మహమ్మద్ ఖాసీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్య్ర కమంలో తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ సైదా ఖాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మహమ్మద్ చాంద్ పాషా, కోశా ధికారి మహమ్మద్ యాకుబ్, ప్రచార కార్యదర్శి షేక్ కరీం, రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు షేక్ కరీం, సయ్యద్ అబ్దుల్ అజీజ్, బహుసాపేట్ కరీం, కరీంనగర్ జిల్లాలోని నాలుగు మండలాల సంచార ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





## లీజు పేరుతో తీసుకున్న డబ్బులు వెంటనే చెల్లించాలి

**సూర్య, పెద్దపల్లి**

భూమి లీజుకు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకున్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకుడు బొంకూరి మధు తక్షణమే వాపస్ చెల్లించాలని మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోదావరిఖని సర్వే నెంబర్ 709 లో అంబేద్కర్ భవన స్థలం లీజుకు ఇస్తామని అంబేద్కర్ సంఘం నాయకుడు మధు వ్యాపారి ఆనంద్ లాహోటి వద్ద రూ. 30 లక్షలు తీసుకుని కాలయాపన చేయడం సరికాదన్నారు. స్థలం అప్పగించకుండా డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్న మధు నుండి డబ్బులు ఇప్పించాలని ఆనంద్ లాహోటి తమ సంఘాన్ని ఆశ్రయించారని తెలిపారు. ఇప్పటికైనా మధు తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలి లేదంటే స్థలాన్ని లీజుకు అప్పగించాలని హితవు పలికారు. ఆనంద్ లాహోటికి న్యాయం జరిగే వరకు తమ సంఘం తరుపున అండగా ఉంటామని తెలిపారు. ఆనంద్ లాహోటి మాట్లాడుతూ తనకు న్యాయం జరిగేలా చూడాలని సంఘాల నాయకులు, అధికారులను కోరాడు. సమావేశంలో మాల మహానాడు నాయకులు గంధం శంకర్, మాస్ పట్టణ అధ్యక్షుడు కండె కరుణాకర్, మంథని వెంకటేశ్, అలువాల ప్రశాంత్, కాదాసి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 0-5 ఏండ్ల పిల్లలకు వైద్య సిబ్బంది పోలియో చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంపై నెల రోజులుగా జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీలు సేవలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలు, ముఖ్య కూడళ్లు, బస్టాండ్ , స్కూళ్ళకు స్వచ్ఛందంగా పిల్లలు తరలి వచ్చి పోలియో చుక్కలు వేయించుకున్నారు. కలెక్టర్ యాష్మీన్ భాషా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పుప్పాల శ్రీధర్, డాక్టర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, ఎంపిపిలు, జెడిపిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొని చుక్కల మందు పిల్లలకు వేశారు.

## జగిత్యాల పట్టణ బిజెపి యువమోర్చ అధ్యక్షుడి గా కొత్తకొండ వినీత్ గౌడ్

**సూర్య, జగిత్యాల టౌన్**

జగిత్యాల పట్టణ భారతీయ జనతా పార్ట యువమోర్చ అధ్యక్షులుగా కొత్తకొండ వినీత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి జగిత్యాల కమలా నిలయంలో ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్ సమక్షంలో వినీత్ కు నియామక పత్రం అందజేశారు. భారతీయ జనతాపార్టీ పటిష్టతకు కృషి చేయాలని, పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని భోగ శ్రావణి నూతన అధ్యక్షుడిని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, కార్యదర్శి ఆముద రాజు, గట్టపెల్లి గ్యానేశ్వర్, ధీరజ్ గౌడ్, సాయిరాం పాల్గొన్నారు.



## అరవింద్‌కు టికెట్ కేటాయింపు పై బిజెపి సంబరాలు

**సూర్య,కోరుట్ల టౌన్**

ఆదివారం కోరుట్ల పట్టణ బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇందూరు పార్లమెంట్ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ గారిని ప్రకటించిన సందర్భంగా స్థానిక కార్గిల్ చౌరస్తాలో టపాసులు కాల్చుతూ, స్వీట్ పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, బీజేవైఎం అధ్యక్షులు కళాల సాయిచంద్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చిరుమల్ల ధనంజయ్, గిన్నెల అశోక్, జిల్లా %×ు% సెల్ నాయకులు ఇట్యాల నవీన్, ఉపాధ్యక్షులు ఆదిపెల్లి మహేష్ గౌడ్,ముల్క ఆంజనేయులు, కార్యదర్శులు ఓం ప్రకాష్, గడ్డం రాజశేఖర్, నారవెని అశోక్, కార్యవర్గ సభ్యులు నేమురి విజయ్, తునికి శ్యామ్, చాంద్ పాషా, దామ శ్రవణ్,తోట దుర్గాప్రసాద్,గుగ్గిల అశోక్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ, దమ్మ సంతోష్, తైదాల ప్రశాంత్, ఎడమల్లపల్లి సాయి, తునికి నరేష్ శంకర్ బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సూర్య, కోరుట్ల టౌన్**



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం కోరుట్ల పట్టణం లోని హాజిపుర 15వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల మధు ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వపరంగా 0-5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. వార్డులోని బస్తీ దవాఖాన మరియు అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడంతో పోలియో వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆదివారం రోజున పోలియో చుక్కలు వేయించుకొని వారికోసం ఆరోగ్య సిబ్బంది వార్డులో పర్యటించి ఇంటింటికి వచ్చి వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. ఎవరైనా వేసుకొని వారు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో,అంగన్వాడీ టీచర్, ఏ లక్ష్మి, పుష్ప లత, రమ దేవి, ఆశా వర్కర్ ఏ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడేపు మధు, ఎం ఎం అలీ బేగ్, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణం లో ఆదివారం జరిగిన మల్లన్న స్వామి జాతర ఉత్సవాల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమలగంగాధర్ , పెరుమాండ్ల సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, సంగలింగం, గాదెల అశోక్, రాజు దండిక కిషోర్ , బెజ్జారపు శ్రీనివాస్ ,అబ్దుల్ హఫీస్ , తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ను కలిసిన గణేష్ నగర్ రెసిడెంట్స్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన అడువాల జ్యోతి లక్ష్మణ్ లను గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం చైర్పర్సన్ నివాసంలో వారిని కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్ ను కలిసిన వారిలో కార్యదర్శి కొమురయ్య, కార్యవర్గ సభ్యులు కమటల రవీందర్, సంతోష్ రెడ్డి, అంజిత్ రావు, అంజిరెడ్డి, రాజేందర్, సునీల్, ప్రముఖ న్యాయవాది సిరిపురం మహేంద్ర నాథ్ తదితరులు ఉన్నారు.



# బండి సంజయ్‌కి ఎంపీ టికెట్ ప్రకటించడంతో మానకొండూరులో సంబరాలు

**- బ్యాండ్ వాయిద్యాలతో ర్యాలీ - బాణాసంచా కాల్చి, మిఠాయి పంపిణీ చేసిన బీజేపీ నేతలు**

**సూర్య - మానకొండూర్ :**
బీజేపీ జాతీయపార్టీ లోక్ సభ ఎన్నికల మొదటి జాబితాలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ పేరు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బ్యాండ్ వాయిద్యాలతో, బీజేపీ జెండాలతో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబ రాలు చేసుకున్నారు. అనంతరం మిఠా యిలు పంపిణీ చేశారు.కార్యకర్తలు ఉత్సా హంతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు



భాస్కరాచారి మాట్లాడుతూ బండి సంజయ్ కి మొదటి జాబితాలో ఎంపీ టికెట్ ప్రకటించడం ఆనందదాయకమన్నారు. సంజయ్ కి రెండవసారి టికెట్ కేటాయించడంపై కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు సైతం ఆనందంగా ఉన్నారని, కచ్చితంగా అత్యధిక మెజార్టీతో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అప్పాని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి, పూదరి రమణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కంది రాజీ రెడ్డి, నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్, ఉపకోయిల రమేష్,మార్కొండ రమేష్ పటేల్,అరెల్లి శ్రీహరి భాష బోయిన ప్రదీప్ యాదవ్,నందగిరి బలరాం, కొండ్ర వరప్రసాద్, ఆరేపల్లి సునంద్, సింగిరెడ్డి రమణారెడ్డి, కొమ్ము అనిల్ యాదవ్, పొన్నాల మహేష్, జంగిల్ రాకేష్, పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**సూర్య, జమ్మికుంట రూరల్**
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కనవేన కొమురయ్య, గుడ్ల దుర్గయ్య, తీగల కొమురయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున క్వింటాల్ యాభై కిలోల బియ్యాన్ని మృతుల కుటుంబాలకు పంపిణీ చేశారు. దీంతో పాటుగా నిత్యావసరాలలో భాగంగా ఆరు కిలోల నూనె ప్యాకెట్లను మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాలకు మరిన్ని సామాజిక సేవలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య, కడవేరుగు సంపత్, గిరవేన బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

**సూర్య, వీణవంక**



మేమున్నామంటూ ముందుకొచ్చి ఆదివారం తోటి స్నేహితులు అపూ ర్వ ఆత్మీయ సమ్మేళనంలో మరో స్నేహితుని కుటుంబానికి తమ వంతు సహాయంగా 20 వేల రూపాయలు అంద జేయడం జరిగింది. వీణవంక మండల కేంద్రానికి చెందిన ఎస్కే కాజా గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని వివరాలు 1975 - 76 సంవత్సర పూర్వ విద్యార్థులు తెలుసుకొని తమ వంతు స్వయంగా 20 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, గంగాడి లింగారెడ్డి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మహాకళ రామ్ గోపాల్ రెడ్డి, మాడ మల్లారెడ్డి, యాళ్ల సుధాకర్ రెడ్డి, జయప్రద, చూడమని, సంపత్ కుమార్, లింగారెడ్డి, నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి రాజయ్య, జగదీశ్వర్, జయప్రకాష్, సురో శ్రీనివాస్, కనకయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

## " షరతులు వర్తిస్తాయి " మూవీ ట్రైలర్ విడుదల

**సూర్య, వీణవంక**
చైతన్యరావు, భూమిషెట్టి హీరో, హీరోయిన్లుగా కుమారస్వామి (అక్షరకుమార్) దర్శకత్వంలో మార్చ్ 15 న విడుదల కాబోతున్న 'షరతులు వర్తిస్తాయి' సినిమా పెండ్లి పాట పన్నెండు గుంజాల' తో పాటు గోరటి వెంకన్న రాసిన 'కాలం సూపుల గాలంరా' పాట ప్రేక్షకాదరణ పొందాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. పక్క తెలంగాణ యాసలో ఉద్యోగ మిత్రులు నటించిన మధ్యతరగతి మనుషుల చుట్టూ అల్లుకున్న, మానవ సంబంధాలను నిలబెట్టుకునేలా తెరపై అద్భుతంగా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు, గొల్లపల్లి ముద్దుబిడ్డ ఆవిష్కరించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రశంసలు అందించారు. బంధాలు, అనుబంధాలే ఇతివృత్తంగా కుటుంబ నేపథ్య సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ సినిమా కూడా ఆ కోవలోకి చెందుతుంది. అందుకే ఈ సినిమాను తెలంగాణలోనూ మరియు నిర్మల్ జిల్లాలోను మా ఉద్యోగుల పక్షాన తప్పకుండా ప్రోత్సహిస్తాం, ఆదరిస్తామని తెలియజేస్తున్నాము అని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న బండి సంజయ్

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిజెపి కార్యకర్త పంచకోటి రాజు కుటుంబానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా హుజురాబాద్ కు వచ్చిన ఆయన రాజు కూతురు పంచకోటి సంధ్య వివాహానికి రెండు లక్షల చెక్కు అందించడం పట్ల పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పోలియో చుక్కలు వేసిన బండి సంజయ్

**సూర్య, హుజురాబాద్**



ప్రజాహిత యాత్రలో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో పర్య టిస్తున్న సందర్భంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చిన్నా రులకు పోలియో చుక్కలు వేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ఆయన సూచించారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మచ్చ శేఖర్

**సూర్య, రాయికల్**



రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరం గాను అధ్యక్షులుగా మచ్చ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయికల్ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఇట్టి ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా కడ కుంట్ల నరేష్, కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్య క్షులుగా కుర్మ సుదర్శన్ రెడ్డి,కనపర్తి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు జడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,లయన్స్ డిసి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఎద్దండి దివాకర్,గంప ఆనందం, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,కొయ్యేడి మహిపాల్,సుదవేణి మురళి,ఆడెపు రాంప్రసాద్,ఇందూరి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణానికి రెండు చుక్కల పల్స్ పోలియో విజయవంతం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామా లలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది.ఈ కార్య క్రమానికి ముఖ్యఅ తిథిగా తహ సిల్దార్ ఏం.ఏ ఖయ్యుం పాల్గొని కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిండు ప్రాణానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని అది జీవితాంతం మనిషి మనుగడకు తోడ్పడుతుందని ఆయన అన్నారు.ప్రతి తల్లి తండ్రి చిన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాలుపంచుకోవాలని ఆయన అన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీసుల కవాత్

**సూర్య - మానకొండూర్ :**
మానకొండూరు పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది కవాతు నిర్వహించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మానకొండూరు మండల కేంద్రంలో ఆదివారం ప్రత్యేక పోలీసు బృందాలు నిర్వహించాయి. సిఐ మాదాసు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది ఈ కవాత్ లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా మానకొండూరు చెరువు కట్ట వద్ద నుండి తూర్పు దర్వాజా బస్టాండ్ వరకు పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సాహు, రూరల్ ఏసిపి వెంకటరమణ, మానకొ ండూర్ ఇన్స్పెక్టర్ మాదాసు రాజ్ కుమార్,ఇన్స్పెక్టర్ రవీంద్ర రోషన్, పూజారి, ఎస్ఐ నర్సింలు , ఏ.ఎస్.ఐ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్‌తో పాటు మరో ఇద్దరు ప్రయా ణిస్తున్న కారు ఆదివారం ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన రామగుండం నగర మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు హైదరా బాదులోని గాంధీభవన్ కు వెళ్లారు. ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళు న్న రాజేష్, శ్రీనివాస్, ఓదెలు, తిరుపతి ప్రయాణిస్తున్న కారు షామీర్ పేట్ వద్దగల నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ దాటిన తర్వాత మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. కారులోని బెలూన్ లు సమయానికి తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం నుంచి బయటపడ్డ నాయకులను పరామర్శించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**-మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య**

**సూర్య -కోరుట్ల**



నిండు జీవితానికి రెండు చుక్కలు అని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అన్నారు. ఆదివారం పట్టణం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వార్డ్ 27 లోని విశ్వబ్రాహ్మణ సంఘంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సు (0-5 సంవత్సరాలు) ఉన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించి పోలియో భారీ నుంచి పిల్లలను రక్షించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్ , మెడికల్ ఆఫీసర్ డా" అనిల్ , హెల్త్ సూపర్వైజర్ జి. దనుంజయ్ , శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్ , మునిసిపల్ , మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామీ జాతర

**సూర్య, మెట్ పల్లి టౌన్**
మండలంలోని ఆత్మకూరు గ్రామంలో మల్లికార్జున స్వామి జాతరను ఆదివారం యాదవ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈ మల్లన్న స్వామీ జాతర నాలుగు రోజుల పండుగ అని అన్నారు. మొదటి రోజుగా స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన పట్నాలు వేసి మొదటి రోజుగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని అలాగే నియమ నిష్ఠలతో బోనాలు వండుకొని ఒగ్గు పూజారులతో కలిసి డబ్బు చెప్పులు చేస్తూ శివసత్తులు ఆటలతో బోనాలు నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా స్వామి వారి గుడికి వెళ్లి నైవేద్యాలు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గుండెల అంజయ్య ఉపాధ్యక్షులు లక్కం రాజు సర్పంచ్ అంజయ్య, శ్రీను, స్వామి, సత్యనారాయణ, మధు,మహిపాల్ యాదవ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాల పెంపు, చట్టబద్ధ హక్కులు అమలు చేయించడంలో కాలయాపనను విడనాడాలని ఎస్సిసిడబ్ల్యూ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఈ నేపథ్యంలో




ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హామీలు ఇవ్వడం, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అదే పద్ధతిని కొనసాగించారని, ఇట్టి విషయాలపై కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కలిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఒక దశలో కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రజావాణి కి వెళ్లి వారి యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు అయిన నేటికీ హామీలు హామీలు గానే మిగిలి ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్మికుల యొక్క వేతనాలు చట్టబద్ధ హక్కుల అమలుకై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, లేదంటే సింగరేణి వ్యాప్తంగా తిరిగి కార్మిక వర్గం తమ నిరసనను తెలియ జేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, శ్యామల, వెంకటలక్ష్మి, మధురయ్య, మల్లేష్, సాగర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల లో బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య మల్యాల**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను రెండోవసారి కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి బిజెపిఅభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగామల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి శ్రేణులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ను మరోసారి అవకాశం ఇచ్చినందుకు ప్రధాని నరేంద్రమోడీ జాతీయ అధ్యక్షులుజెపి నడ్డా ,కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా కృతజ్ఞతలు తెలిపారు. బండి సంజయ్ కుమార్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ తో గెలిపించి జాతీయ నాయకత్వనికి బహుమతిగా ఇస్తామని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మొర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్. బీజేవైఎం మండల అధ్యక్షుడు పిల్లి రాజశేఖర్. గుడేటి గంగారం మాజీ ఎంపీటీసీ కొనదెల రాజన్న. సామ మైపాల్. జనగం రాములు. బండారి రాజు .సంకుర్తి వేణు ముకుంద గంగాధర్. పోరండ్ల మధు. ఆగంతపు నరేష్ నక్క ఆనందం. ముత్యాల మధు. నీలం రవి. బండారి వేణుగోపాల్. తిరుమల శెట్టి. వృత్తకిషన్. గవస్కర్. బిజెపి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

## సింగరేణి జాబ్ నోటిఫికేషన్ లో మార్కుల శాతం 55 శాతానికి తగ్గించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో జాబ్ నోటిఫికేషన్ లో మార్కుల శాతం 55 శాతానికి తగ్గించాలని నిరుద్యోగులు ఏ.ప్రదీప్, ఎం.గణేష్, ఎస్.శ్రీకాంత్, డి. రమేష్, యు.ప్రశాంత్, టీ.మహేందర్, సిహెచ్.సాయి సుష్మత్, ఎం.ప్రవీణ్ , జే.సుధాకర్ లు కోరారు. బీటెక్ మైనింగ్ పూర్తి చేసి ఎన్నో రోజులుగా మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న మాకు మా అందరి గురించి ఆలోచించి సింగరేణి సంస్థ ద్వారా ఖాళీలను భర్తీ చేయుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందుకుగాను మీకు మా నిరుద్యోగుల తరపున ధన్యవాదాలు కానీ ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ నం .01/2024 లో మార్కుల శాతం 60 శాతం నిబంధన ఉండడం వల్ల, మేము తీవ్రంగా నష్టపోతున్నామని, గతంలో సింగరేణిలో ఇచ్చిన నోటిఫికేషన్ 2010 సంవత్సరంలో నోటిఫికేషన్ నెంబర్ 4/2010, 2017 లో ఇచ్చిన నోటిఫికేషన్ నెంబర్ 1/2017 సంవత్సరంలో ఇచ్చిన నోటిఫికేషన్ 5/ 2017 ద్వారా చేపట్టిన నియామకాల నోటిఫికేషన్లు 55 శాతం మార్కుల నిబంధన పెట్టడం జరిగిందని, కానీ ఇప్పుడు ఎన్నో రోజులు ఎదురు చూస్తున్న మాకు గతంలో లాగా 55 శాతం మార్కుల నిబంధన కాకుండా 60 శాతం పెట్టడం వల్ల మేము అవకాశాన్ని కోల్పోతున్నామని అన్నారు. కావున మా యందు దయతలిచి గతంలో ఇచ్చిన విధంగా మార్కుల నిబంధనను 55 శాతంకు మార్చి మాకు న్యాయం చేస్తారని నమ్ముతూ మా భవిష్యత్తుకు అండగా నిలుస్తారని ఆశిస్తూ మాకు పరీక్ష రాయడానికి అవకాశం కల్పించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మరియు సింగరేణి సీఅండ్ఎండి బలరాం ని కోరారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఎండపల్లి**

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిది అని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఎండపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ 1985-1986 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు కొండలరావు, రవీందర్ రెడ్డి, లక్ష్మణ చారి, బంగారయ్య ,స్వామి రెడ్డి ఉపాధ్యాయులు హాజరయ్యారు, పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు పాఠశాల పూర్వ విద్యార్థులంతా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ఆత్మీయ కలయిక చేసుకుంటూ విద్యార్థు లందరూ సంతోషంగా గడిపారు. విద్యార్థులందరినీ ఒకే చోట చేర్చడానికి కృషిచేసిన ఎండి బషీర్, గోన గంగరెడ్డి, గూడ రామిరెడ్డి , కోట చక్రిధర్ ,మరికొందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేశారు. అలాగే , ఎండి బషీర్ గూడా రామ్ రెడ్డి స్కూల్లో స్టడీ అవర్ కోసం పిల్లలు కూర్చోవడానికి ఫ్లోరింగ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, విద్యార్థులు, ఎంఈఓ బత్తుల భూమయ్య పాల్గొన్నారు.

## చిరుతల రామాయణం మహిరావణ ప్రదర్శన

### - సీతారాముల కళ్యాణ ఘట్టం సంపూర్ణం

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో చిరుతల రామాయణం మైరావణ పౌరాణిక ప్రదర్శన రెండవ రోజు సీతారాముల కళ్యాణ ఘట్టం పూర్తయినది. లక్కారం గ్రామంలో శ్రీరామ భక్తులు చిరుతల రామాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాముడుగా అత్తె చంద్రమౌళి, సీతగా నర్ర సతీష్, దశరథుడు- మాదాసు సమ్మయ్య, లక్ష్మణుడు- కనవేన రవి, భరతుడు-బాషవేన సతీష్ పాత్రధారుల ప్రవేశము జరిగినది. తరాలు మారిన, యుగాలు మారిన శ్రీరామచంద్రమూర్తి చరిత్ర ప్రపంచానికి మార్గదర్శకంగా నడుస్తుంది. గ్రామీణ ప్రజలు సీతారాముల చరిత్ర వింటూ ఆదర్శ వంతమైన విధానములో జీవిస్తున్నారు. అలాంటి సీతారాముల చరిత్ర చిరుతల రామాయణాన్ని లక్కారం గ్రామంలో ప్రదర్శించడం మండలంలోని ప్రజలందరూ అభినందిస్తున్నారు. హర్షిస్తున్నారు. మండలంలోని ప్రజలందరూ చిరుతల రామాయణాన్ని చూసి ఆనందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, ఎంపీటీసీ వొద్ది తిరుపతి ఇతర పౌరాణిక కళాకారులు ముందుండి నడిపిస్తున్నారు.

## గన్నేరువరం ఎస్సైగా తాండ్ర నరేష్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా తాండ్ర నరేష్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ చందా నరసింహారావు కరీంనగర్ ట్రైనింగ్ సెంటర్ కు బదిలీ అయ్యారు. ఎస్సై తాండ్ర నరేష్ కరీంనగర్ టీఎస్ ట్రాన్స్కో ఎన్.పి.డి.సి.ఎల్ నుంచి గన్నేరు వరం కు బదిలీపై వచ్చారు.

## గృహ జ్యోతి విద్యుత్ బిల్లుల అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో గృహ జ్యోతి పథకానికి అర్హు లైన వినియోగదారులకు ఆది వారం వీణవంక మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు విద్యుత్ బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైతే గృహ జ్యోతి పథకం పొందడానికి అర్హులైన వారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకుండా ఉంటె లేదా ప్రజా పాలన దరఖాస్తులో ఏవైనా వివరాలు సరైనవి లేక లబ్ధి పొందక పోయిన ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి కూడా ప్రయోజనం పొందని వారు తమ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. లబ్ధిదారులు సమర్పించిన దరఖాస్తు ధ్రువీకరించిన తర్వాత విద్యుత్ శాఖ అధికారులకు నమోదు కోసం పంపిస్తారనీ, అర్హత కలిగిన వారికి సవరించి జీరో బిల్ అందచేయడం జరుగుతుందని అన్నారు. ఒక వేళ దరఖాస్తు పెండింగ్ లో ఉంటే దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసులు ఎలాంటి చర్యలు తీసుకోరని ఆయన అన్నారు.

## జంతువుల కోసం నీటి సాసర్ల ఏర్పాటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వేసవికాలం దృష్ట్యా అడవుల్లోని మూగ జీవాల కోసం అటవీ శాఖ సిబ్బంది నీటి తొట్టెలను(సాసర్ లు) ఏర్పాటు చేశారు. జగిత్యాల డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ ఆధ్వర్యంలో సారంగాపూర్, రేచపల్లి రంగపేట అటవీ ప్రాంతాల్లో అనేక చోట్ల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అటవీ శాఖ సిబ్బంది జంతువుల కోసం నీటిని ట్యాంకర్ ల ద్వారా తరలించి సాసర్లలో నింపారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు.

### - ఎంపీటీసీ కదురు మానస సతీష్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నిండు జీవితాలకు రెండు పోలియో చుక్కలు ప్రాణం పోస్తాయని ఎంపీటీసీ కదురు మానస సతీష్ అన్నారు. ఆదివారం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊష న్నపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0-5 పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి భాధ్యత అని , పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లల నిండు జివితానికి రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేసేలా చూడాలని , పిల్లల భవిష్యత్తు విషయం గనుక ఎలాంటి అశ్రద్ధ లేకుండా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల రాజిరెడ్డి, కూసరాజు, పెండ్లి రవి, పెండ్లి రాజమల్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం అందరి బాధ్యత

**సూర్య గొల్లపల్లి**

మండలంలోని రాఘవపట్నం గ్రామం లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి భాధ్యత అని , భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికి మనం జాగ్రత్తగా ఉండాలని, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లల నిండు జివితానికి రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేసేలా చూడాలని , పిల్లల భవిష్యత్తు విషయం గనుక ఎలాంటి అశ్రద్ధ లేకుండా పనిచేయాలని అందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. అనారోగ్య, ఇతర కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోని పిల్లల కోసం వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి మార్చి 4 ,5 తేదీలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీధర్, సూపర్వైజర్ రమేష్, ఏఎన్ఎం బుజ్జమ్మ , అంగన్వాడీ టీచర్ పులి జలజ, ఆశా వర్కర్స్ ఆరిమళ, రాధ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐదు పదుల యేళ్ళ మిత్రత్వం.. చెదిరిపోని తీపి జ్ఞాపకం

## - అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న మిత్ర బృందం

**సూర్య,రాయికల్**

స్నేహానికన్న మిన్న లోకాన ఏమి లేదురా.. కడ దాకా నిలిచిపోయేది స్నేహం ఒకటేర.. మిత్రత్వాన్ని మించిన మమకారం,ప్రేమ, అప్యాయత లేదు..స్నేహానికి ఎల్లలు లేవు, భేదం లేదు అని చాటి చెప్పుతూ ఐదు పదుల(50 సంత్స రాలు) యేళ్లు దాటిన పాఠశాల స్నేహితులు ఒక్కటై అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న అద్భుతమైన సంఘటన రాయికల్ పట్టణంలో జరిగింది. రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎస్ సి (%ఱతీవతీఎవఎఱఖీవ%) 1967 సంవత్సరంలో విద్యనభ్యసించినటువంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనము డాక్టర్ పారుపెల్లి



గంగారాజం యొక్క స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి 32 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు హాజరైనారు. 1967 వ సంవత్సరంలో మరియు స్కూలు విద్యాభ్యాసంలో జరిగినటువంటి చిరు జ్ఞాపకాలను,తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి సహా మిత్రులతో ఆనందాన్ని పంచుకున్నారు.ప్రతి ఒక్కరూ వారి వారి యొక్క గురువులను స్మరించుకున్నారు.కార్యక్రమాన్ని సరస్వతీ పూజతో ప్రారంభించి మిత్రులందరికీ ఒకరి తర్వాత ఒకరు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 1967 పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి డాక్టర్ పారుపల్లి గంగా రాజం ఆహ్వానించగా, పూర్వ విద్యార్థులు జగన్ రావు, సూర్యనా రాయణ, పెద్దిరెడ్డి, నారాయణ, కృపా నందం, కమల, మోర నరసయ్య, కమలాకర్ రావు, నారాయ ణరెడ్డి, కాశీనాథం, అడ్డగట్ల నారాయణ, మురళీధర్ రావు,సహాయ మిత్రులు లక్ష్మీనారా యణ,మిత్రులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు వేయించండి

## - యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారుల జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు మర్చిపోకుండా వేయించాలని, పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని, పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రాల హరీష్, ఇంద్రాల అశోక్,డాక్టర్ ప్రతిష్ట ,ఏ.ఎన్.ఏం రాజేశ్వరి, ఆశ వర్కర్ శ్వేత,అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణ పట్ల అప్రమత్తత అవసరం

**సూర్య గొల్లపల్లి**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల విధులను నిర్వహించే అధ్యాపకులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (475)రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ లింగంపల్లి దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గొల్లపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ తీరుపై ఆధారపడి ఉందని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని బోర్డు కృత నిశ్చయంతో ఉన్నదని అన్నారు. పరీక్ష విధులలో పాల్గొనే అధ్యాపకులు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా బోర్డు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమని ,ఇలాంటి ఇంటర్ మీడియేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు నాణ్యతాయుత పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతీ లెక్చరర్ పై ఉన్నదని అన్నారు . ఆ దిశగా ప్రభుత్వ నిబంధల మేరకు అందరూ విధులను నిర్వహించాలని ,పరీక్షల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలకు బలికాక తప్పదని అన్నారు . కార్యక్రమంలో అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొట్టాల తిరుపతిరెడ్డి, కోశాధికారి చలిమెల జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

## - మండలం వైద్యాధికారి డాక్టర్ మౌనిక

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా ధికారిని డాక్టర్ మౌనిక అన్నారు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల లో 22 సెంటర్ లలో అలాగే ఇటిక బట్టలలో ఉన్న 0 .5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో రెండు చుక్కలు వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ సిహెచ్ఓ లక్ష్మి డిపిఎంవోఈ దేవుసింగ్ ఏ రమేష్ నాగలక్ష్మి సునంద రమణమ్మ రోహిదాస్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అలరించిన గౌతం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ విద్యార్థుల కేరింతలు నృత్యాలతో సందడిగా మారింది. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ప్రాణాలికతో ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించిన విధంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని ర్యాంకులతో పోటీ పడకుండా సబ్జెక్టు పరంగా నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫేర్వెల్ పార్టీ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, అధ్యాపకులు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు 25 ఏళ్ళు కష్టపడితే 75 సంవత్సరాలు సంతోషకరమైన జీవితం అనుభవించవచ్చని, మీ బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి లోని మూలాలు ఏర్పడతాయని తరగతి గదిలో పాఠశాలలో చేసిన అల్లర్లు తీపి గుర్తులుగా మిగిలిపోతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చేసిన అల్లర్లని స్వరూప రాణి మేడం పాట రూపకంగా పాడంతో విద్యార్థుల కేరింతలు కొడుతూ ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాల చైర్మన్ వెంకట నారాయణ, డైరెక్టర్ శ్రీకాంత్, డీన్ నరసింహరాజు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రజా పాలన పిటిషన్ల కౌంటర్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన పిటిషన్ల కౌంటర్ ప్రారంభించడం జరుగుతుందని ఎంపిడివో బి.శైలజా రాణి తెలిపారు. రెండు స్కీంలు గృహ జ్యోతి, మహా లక్ష్మి లకు సంబంధించి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున అర్హులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జడ్పీటిసి మాదరబోయిన శారదకుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి అన్నారు. రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంను వారు ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు .ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, వారి నిండు జీవితానికి బాటలు వేయాలని వారు కోరారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి.

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి.

**సూర్య, రాయికల్**

క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని,పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో శ్రీ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్లిపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు యువకుల మధ్య ఐకమత్యాన్ని, గ్రామ అభివృద్ధిని, సామాజిక సేవ గుణాన్ని పెంపొందిస్తాయని, గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ఆమె అన్నారు. అనంతరం ఆమె కార్యక్రమంలో పాల్గొని టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబి ంచారు. కార్యక్రమం సందర్భంగా తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో ఆడి ఆదర్శవంతంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అత్తినేని గంగారెడ్డి, మోర వెంకటేశ్వర్లు,బాలే చంద్రశేఖర్, రోజా,వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ యూత్ సభ్యులు, గ్రామ నాయకులు వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలిస్ కానిస్టేబుల్ 16 వ సారి రక్తదానం.

**సూర్య జగిత్యాల**



అత్యవసర సమయంలో రక్త దానం చేసి పలువురు చేత అభినందనలకు పాత్రుడవుతున్న జగిత్యాల టౌన్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ గోవిందుల జీవన్16 వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల పట్టణంలోని ఓం శ్రీ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హోమ్ గార్డ్ ఎండి సులేమాన్ కి ఆదివారం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తదాత కావాలని వాట్సాప్ గ్రూప్ లో పోస్టు చేయగా, వెంటనే స్పందించి డ్యూటీలో ఉన్నా కూడా ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని ఓ పాజిటివ్ రక్తన్ని దానం చేసి జీవన్ ఔదార్యాన్ని చాటుకున్నారు. సమయానికి స్పందించి రక్తం అందించేందుకు ముందు వచ్చిన జీవన్ ను మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ స్నేహితులు, తోటి పోలీస్ కానిస్టేబుళ్లు, పేషెంట్ కుటుంబ సభ్యులు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లూరులో ఓటరు అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర, ఆదర్శ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు ఆది వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కో – ఆర్డి నేటర్ వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, యూత్ సభ్యులు భార్గవ్, నాగరాజు, అజయ్, శేఖర్, అనిల్, సతీష్, శ్రీను, రఘువరన్, రాహుల్, అంజి, అరుణ్, శ్రీకాంత్, గణేష్, అఖిలేష్, శివ, మహేష్, షోయబ్, సాయిదీప్, అభిలాష్, కుమార్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 17 కి 17 ఎంపీ సీట్లు సాధిస్తాం

## - దేశంలో మోడీదే హవా -రాముడు అంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు వణుకు

## - ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య, వీణవంక**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 కి 17 ఎంపీ సీట్లు సాధిస్తాం అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి వీణవంక మండల కేంద్రంలో మీడియాతో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాముడు అంటే ప్రజలను మోసం చేసిన వాళ్లకు భయముంటుందని, అందుకే బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు భయం అని అన్నారు. కరీంనగర్ కి ఏమీ చేశానో ప్రజాహిత యాత్రలో భాగంగా చెప్పుకుంటూ వస్తున్నానాని, అయోధ్య రామ మందిరం నిర్మాణం జరుగుతుందని ఎపుడైనా అనుకున్నారా.... ? అని, రామ మందిరం నిర్మాణం గురించి తరతరాలకు చెప్పుకోవచ్చు అని పేర్కొన్నారు. హిందువులు అంటే కొంత మందికి భయం అని, అభివృధి పనుల గురించి చెప్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు రాముడు కనిపిస్తున్నాడని, బరా బర్ రాముడి గురించి మాట్లాడాతా అని పేర్కొన్నారు. మీరు బాబ్రీ మసీదు గురించి మాట్లాడుకొండి అని ఎద్దేవా చేశారు. 80 శాతం హిందువుల ఉన్న గురించి బీజేపీ మాత్రమే కొట్లడుతుందని, మైనార్టీ డిక్లరేషన్ కాంగ్రెస్ చేసిందని, వారికి బిఆర్ఎస్ వత్తాసు పలికిందని, రాముడి గుడి కట్టిస్తామని చెప్పినామని, కట్టించామని పేర్కొన్నారు. మోడి రాజ్యం రామ రాజ్యం రావాలని 150 రోజుల పాటు పాదయాత్ర చేశానని పేర్కొన్నారు. మీకోసం కోట్లాడిన మాకు ఓట్లు వేయకుండా మీరు కాంగ్రెస్ కి ఓట్లేశారని అన్నారు. కోట్లాడిందుకు మా ఆఫీస్ ద్వంసం చేశాడు మాజీ సీఎం కేసిఆర్ అని అన్నారు. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, 80 రోజులు పూర్తైందని, హామీలు అమలు చేశారా.... ? అని ఎద్దేవా చేశారు. రేషన్ కార్డు, మహిళలు పేరు మీద గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి మాత్రమే ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ కొత్త డ్రామా అడుతుందని అన్నారు. ఇళ్ళ విషయంలో గతంలో కేసిఆర్ మాదిరి కాంగ్రెస్ ఇప్పుడు ఇల్లు అంటూ మరో డ్రామా అడుతుందని అన్నారు. ఎన్నికల సమయం కాబట్టి 1 వ తారీఖు జీతాలు అంటుంది కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. మోదీ రైతులకు 15 వేల సబ్సిడిలు ఇస్తున్నారని అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ లేని దేశం ఊహించలేమని, దేశ ప్రజల కోసం మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని, దయచేసి బీజేపీ కి ఓటేయండని, మోదీ ని మరోసారి ప్రధాని చేయండని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, హుజురాబాద్ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, పుప్పాల రఘు, పెద్ది మల్లారెడ్డి, బత్తిని నరేష్ గౌడ్, ఎనుగంటి శ్రీనివాస్ యాదవ్, బొబ్బల విజయ్ కుమార్ రెడ్డి, మారం తిరుపతి రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, కంకాల సంతోష్, రాజు, బాబురావు, స్వామి, పత్తి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కరీంనగర్ లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ఆదివారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. ఈ డ్రైవ్ లో వాహనంలో పేషెంట్స్ లేనప్పటికి సైరన్ వాడుతూ రోడ్లపై తిరుగుతున్న అంబులెన్సులపై దృష్టి పెట్టామన్నారు. అవి వాడే వాహనాలను గుర్తించి పట్టుకున్నామన్నారు. ఇతర వాహనదారులు మరియు రోడ్డు వినియోగదారుల దృష్ట్యా అంబులెన్సు వాహన యజమానులు/ డ్రైవర్లు రోగులను తరలించే సమయంలో మాత్రమే ఎమర్జెన్సీ సైరన్ వాడాలని, వాహనంలో రోగులు లేని సమయంలో సైరన్ వాడుతూ ఇతర రోడ్డు వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తూ పట్టుబడితే ట్రాఫిక్ నియమాల ప్రకారం చర్యలు చేపడాడతామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు ఒక అంబులెన్సు వాహనాన్ని తనిఖీల్లో గుర్తించామన్నారు. పట్టుబడిన అంబులెన్సు కి ఈ చలాన్ ద్వారా జరిమానా విధించామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్, ఖరీముల్లాఖాన్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్,నీలవేణి రాజు, శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నీటిని కృత్రిమ కరువు సృష్టిస్తే ఖబర్దార్

## - జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలో చాలా ప్రాం తాల్లో నీటి సరఫరా అని తగ్గిం చడం జరిగిందని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలో భాగమేనని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ఆరోపించారు. నగరంలో ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి కూడల శిరీష్ లతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ నగర మేయర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వార్థపూరితంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నగరంలో తాగునీటి సరఫరాని చాలా ప్రాంతాల్లో తగ్గించడం అలాగే స్మార్ట్ సిటీ పనుల్లో చెడిపోయినటువంటి నీటి సరఫరా పైపులని బాగు చేయకపోవడం దీని ద్వారా తాగునీరులో పారిశుద్ధ్య మురుగునీరు కలవడం వీటన్నింటిని బూచిగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. అలాగే ఎంపీగా ఉన్నటువంటి బండి సంజయ్ ఏ రోజు కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా నగర ప్రజల సమస్యలను ఏ రోజు కూడా పట్టించుకోకుండా, వాటిపై పర్యవేక్షణ చేయకుండా తన సోమరితత్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాడని, ఆయనని ఏమాత్రం కరీంనగర్ ప్రజలు నాయకునిగా ఎన్నుకోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఈ బిజెపి బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు సరఫరాని ప్రతిరోజు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని అలాగే ముట్టడి కార్యక్రమాలని చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తించి కరీంనగర్ నగర ప్రజల అందరికీ సమానమైన అభివృద్ధిని అందించాలని హితవు పలికారు.



# హుజురాబాద్ లో పోలీసు బలగాల కవాతు

**సూర్య, హుజురాబాద్.**

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. పట్టణంలోని పలు వీధుల గుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కవాతు నిర్వహించగా పలు ప్రాంతాల్లో జవానులకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా రాపిడ్ యాక్షన్ టీం యొక్క సేవలు వినియోగించనున్నామని తెలిపారు. ఈ జవానుల కవాతులో రాపిడి యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ బిశ్వరంజన్ సాహూ ఇన్స్పెక్టర్లు రబీ%శీ%ద్ర రోషన్, పిఎస్ పూజారి, మహిళా ఇన్స్పెక్టర్ లలిత గోపు నారాయన్, హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ పలువురు పోలీసులు సిబ్బంది జవానులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. తాము చదువుకున్న స్కూల్లోనే విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని, చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరి యోగ క్షేమాలు, చేస్తున్న కొలువులు అడిగి తెలుసుకున్నారు. సరదాగా ఆటలు, పాటలు పాడుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని బావుసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకొంటూ ఆనందంగా గడిపారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు మహిళ మృతి

**సూర్య కోనరావుపేట**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఓ మహిళ మృతి చెందింది. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన తాల్లపల్లి కల్పన (35) భర్త శ్రీనివాస్ తో కలిసి కూలీ పని చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నారు. ఈ క్రమంలో కల్పన క్యాన్సర్ బారిన పడడంతో అప్పులు చేసి ట్రీట్మెంట్ చేయించిన ఫలితం లేకుండా పోయింది. శనివారం రాత్రి కరీంనగర్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. కల్పన ట్రీట్మెంట్ కు రూ. లక్షల పైన ఖర్చుయ్యాయన్నారు. మృతురాలికి కుమారుడు రీషిక్, కూతురు మనస్విని లు ఉన్నారు. తల్లిని కోల్పోయి రోదిస్తున్న చిన్నారులను చూసిన గ్రామస్తులు కంట పెట్టారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనివైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, గ్రామస్తులు కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**సూర్య గన్నేరువరం**

మండలంలోని గుణుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన నేలపట్ల పరుశు రాం సరోజనల కుమారుడు సాయి పవన్ వివాహం అనూషతో కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరుగగా ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, చిటుకూరి అనంతరెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్ ఉన్నారు.